1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | సెప్టెంబర్ 20, 2024 | www.navatelangana.com

ఏకాదశ కర్మలో పాల్గొన్న ప్రముఖులు

- నివాళులర్పించిన కేటీఆర్, హరీష్ రావు

నవతెలంగాణ - తిమ్మాజిపేట్




నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా లక్ష్మారెడ్డి ఏకాదశ కర్మలో గురువారం ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్మారెడ్డిని పరామర్శించి శ్వేత చిత్ర పటానికి పూలమాలు వేశారు. హరీష్ రావు శ్వేతా లక్ష్మారెడ్డి కి నివాళులర్పించారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీలు మంద జగన్నాథం మన్నె శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజ్ ,చిట్టెం రామ్మోహన్ రెడ్డి ,బాల్కా సుమంత్, రాజేందర్‌రెడ్డి,రవీందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి ,జయపాల్ యాదవ్ ,ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,రజిని పలువురు రాజకీయ నాయకులు లక్ష్మారెడ్డి పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ,హరీష్ రావు రావడంతో భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు స్థానికులు అక్కడికి చేరుకున్నారు.

చర్లకోల శ్వేతారెడ్డి చిత్రపటానికి నివాళ్లు

నవాబుపేట : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి చర్లకోల శ్వేతా రెడ్డి ఏకాదశ దినకర్మ కార్యక్రమానికి నవాబ్‌పేట మండల వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఆవంచలో శ్వేతా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అక్టోబర్ 1న వయోవృద్ధుల దినోత్సవం



మహబూబ్ నగర్ : అక్టోబర్ 1,న వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురు వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చేనెల అక్టోబర్ 1, 2024 వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో వయవృద్ధులకు ప్రత్యేకంగా చికిత్సలు అందిం చాలన్నారు. ప్రతి గురువారం ప్రత్యేకంగా వృద్ధులకు చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు.ప్రతి మండలంలో మండల స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్‌డి ఓపీడీ నరసింహులు, ఆర్డీవో నవీన్, జిల్లా వైద్యా ధికారి పద్మ, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్, జిల్లాస్థాయి సీనియర్ సిటి జన్ కమిటీ సభ్యులు నాగేంద్ర స్వామి,జగపతిరావు,పవన్‌కుమార్, నరసింహులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ భూములను కాపాడాలి : బీసీ సంక్షేమ సంఘం



జడ్చర్ల : చాలా చోట్ల కబ్జాకు గురి అవుతున్నాయని వాటి వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా ఉపేక్షించ కుండా చర్యలు తీసు కుని ప్రభుత్వ భూములను కాపాడాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ అన్నారు. బీసీ జాగృతి సేన కార్యాలయం లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ంగా అన్ని జిల్లాలలో మున్సిపాలిటీలలో మండల కేంద్రాలలో గ్రామాలలో ప్రతి ప్రభుత్వ చెరువు ఫుల్ ట్యాంక్ మరియు ఎఫ్ టీ ఎల్ మరియు బఫర్ జోన్ పరిధి లో ఇంచ్ భూమి వదిలిపెట్టకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చెరువులకు ఉపాధి హామీ పనిలో భాగంగా బండరాళ్లతో రెవిట్మెంట్ కట్టి హద్దులు ఏర్పాటు చేసి చింత చెట్లను హద్దులుగా నాటించాలన్నారు. వెంచర్లలో ప్రభుత్వానికి కేటాయించే టెన్ పర్సెంట్ ల్యాండ్ చాలా చోట్ల కబ్జాకు గురి అవుతున్నాయని, వాటి వెనక ఎంత పెద్ద నాయకులు ఉన్నా ఉపేక్షించకుండా చర్యలు తీసుకుని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లెమోని నిరంజన్, గొడుగు నర్సిములు, కుర్వ గడ్డ పల్లి గోపాల్, లింగం పేట్ శేఖర్, బీమ్రాజ్ బోయినపల్లిగోపాల్,రాజ్,శివశంకర్, వెంకటేష్,రాధాకృష్ణ, చెన్నకేశవులు, బాలు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

నవాబుపేట : ఈనెల 21వ తేదీ ఉదయం 8:00గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మిషన్ భగీరథ గ్రిడ్ మహబూబ్ నగర్ డివిజన్ కార్యనిర్వాహక అభియంత పుట్టా వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పాలమూరు రంగారెడ్డి కెనాల్ తీయటం కొరకు తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ వద్దగల నాగసాల నీటి శుద్ధి కేంద్రానికి వచ్చే పైపులైన్ అడ్డంగా ఉన్నదున్న అట్టి పైపులైన్ బ్రిడ్జి మీదికి మార్చడం కొరకు నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆ పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు పడుతుందని అందువల్ల ఆ సమయంలో నీటి సరపరా ఆపివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.దానివల్ల నాగసాల నుండి నీటి సరపరా అయ్యే నీటి సరపరా ఉండదని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో ప్రజలందరూ తమకు సహకరించాలని వెంకట్ రెడ్డి కోరారు. నవాబుపేట మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని ప్రజలకు సరఫరా చేసి వారికి ఎలాంటి నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయరాం నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరాకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గురువారం చర్యలు తీసుకున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

- పగతి భవన్ ముట్టడికి వెళ్తున్న వారిని అడ్డుకున్న పోలీసులు


నవతెలంగాణ-బాలానగర్

హైదరాబాదులో ఉన్న ప్రగతి భవన్ ను ముట్టడించడానికి వెళ్తున్న టిఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు గురువారం అడ్డుకున్నారు. సొంత పూచీకపై విడుదల చేశారు. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి, ప్రధాన కార్యదర్శి గుండేటి చెన్నారెడ్డి, గోపాల్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేసి సొంత పుచ్చుకపై పోలీసులు విడుదల చేశారు.

నవాబ్ పేట : ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం కావడంతో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ గురువారం వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజాభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా హైదరాబాద్ బయలుదేరుతున్న నవాబుపేట నాయకులు,కార్యకర్తలను నవాబుపేట్ పోలీసులు అరెస్టు చేశారు,అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మాజీ కో ఆప్షన్.తాహేర్,యూత్ అధ్యక్షులు మెండే శ్రీను, సీనియర్ నాయకులు మెండేఅంజయ్య,మాజీ వార్డు సభ్యులు మల్లెపాగా నర్సింహులు,ఫైజ్, నాయకులు చిర్ప నరసింహులు, చిర్ప రమేష్,మ్యాదరి రవీందర్ బంక శ్రీశైలం,ప్రకాష్,జైపాల్ రెడ్డి ఇర్షాన్, తదితరులు ఉన్నారు.

ఆరోగ్యం మిత్రలకు కనీస వేతనాలు అమలు చేయాలి :సీఐటీయూ

నవతెలంగాణ - మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మిత్ర లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్రాలు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆరోగ్య మిత్రలు సిఐటియు ఆఫీసుకు వచ్చి జనరల్ బాడీ జరుపుకొని వారు చేస్తున్న రెండు రోజుల సమ్మెలో భాగంగా ప్లే కార్డ్స్ తో నిరసనలు తెలిపారు. వారికి న్యాయంగా జీవో 60 ప్రకారంగా 22,500 రూ.రావాల్సి ఉందని, వారిని స్కిల్ వర్కర్ల కింద గుర్తించి కనిసవేతనాల ప్రకారం 26000 రూ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కింద వారిని పర్మినెంట్ చేయాలన్నారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావుని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ వర్ధన్ రాజు ,యూనియన్ జిల్లా కార్యదర్శి గిరి ప్రసాద్ చంద్రయ్య శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ జీవుల స్వరూపం పై రంగోలి

నవతెలంగాణ జడ్చర్ల



డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సూక్ష్మ జీవుల స్వరూపం పై రంగోలి డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం "సూక్ష్మజీవుల స్వరూపం" అనే అంశంపై రంగవల్లుల(ముగ్గుల పోటీ) పోటీలనునిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.సుకన్య మాట్లాడుతూ కంటికి కనిపించని అతి సూక్ష్మమైన నిర్మాణం కలిగిన సూక్ష్మజీవుల నిర్మాణాన్ని వివిధ రంగులతో ఆకర్షణీయంగా, ఎంతో సృజనాత్మకతతో తీర్చిదిద్దిన విద్యార్థులను అభినందించారు. సూక్ష్మజీవుల గురించి, వాటి ఆకృతి మరియు నిర్మాణం, వాటి యోగ్యత మరియు లోపాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడానికి మైక్రోబయాలజిస్ట్స్ సొసైటీ ఇండియా సహకారంతో ఈ పోటీలను నిర్వహించారని మైక్రోబయాలాజీ విభాగాధిపతి డా. ఎ.మాధురి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది విద్యార్థులు తమ సృజనాత్మక ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా డా. బి. సదాశివయ్య, డా. నాగలక్ష్మి, కె. లత వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

గోస పడుతున్న ఆర్టిజన్ కార్మికులు

- ఒకే సంస్థలో ఒకే రకమైన పని చేసే వారికి రెండు రకాల సర్వీస్ రూల్స్
- నలుగురు చేయాల్సిన పనిని ముగ్గురి చేత చేస్తున్నారు.
- చాలీచాలని వేతనాలతో విద్యుత్ కార్మికుల ఇబ్బందులు
- ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ నేతలు

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులు అనేక సమస్యలతో హరిగోస పడుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 100కు పైగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లలో దాదాపు 300 మంది ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తుండగా, ఫీల్డ్ లో పోల్ టూ పోల్ వర్కర్స్ గా దాదాపు 100 మంది ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు.వారికి చాలీచాలని వేతనాలు వస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఇప్పటికే అనేక మంది కార్మికులు ఆత్మహత్యలకు సైతం పాల్పడ్డారు.దాదాపు 20 ఏళ్లుగా విద్యుత్ సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదనే పలువురు విమర్శిస్తున్నారు. ఒకే సంస్థలో ఒకే రకమైన పని చేస్తున్న ఉద్యోగులకు విద్యుత్ సంస్థల యాజమాన్యం రెండు రకాల సర్వీస్ రూల్స్ ఇవ్వడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. విద్యుత్ సంస్థల మనుగడలో క్షేత్రస్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్స్ పేరుతో ప్రత్యేకంగా రూల్స్ ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగాలు గాలిలో దీపంలో మారాయని ఆర్టిజన్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్లలో కార్మిక చట్టాల ప్రకారం నలుగురు కార్మికులు విధులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా ముగ్గురు కార్మికులతో మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. దీంతో ఆర్టిజన్ కార్మికులకు సెలవులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్లలో చేసే కార్మికులు 24 గంటల డ్యూటీ చేయాల్సి ఉన్నందున నెలలో 10 డ్యూటీలకు పైగా చేస్తున్నారని దీంతో ఒక్కరోజు కూడా అధికారికంగా సెలవు రావడం లేదని వాపోయారు.





నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా 19 587 మంది ఆర్టిజన్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ ట్రాన్స్ కో లో మొదటి గ్రేడులో 10 90 రెండవ గ్రేడ్ లో 1421 మూడవ గ్రేడ్ లో 724 నాలుగో గ్రేడులో 62 మంది మొత్తం 387 మంది కార్మికులు పనిచేస్తున్నారు. జెన్కో మొదటి గ్రేడులో 177 రెండవ గ్రేడులో 1290 మూడవ గ్రెల్లో 695 నాలుగవ గ్రేడులో 1393 మొత్తం 3555 మంది కార్మికులు పనిచేస్తున్నారు. పిడిసిఎల్ లో మొదటి గ్రే లో 419 రెండవ గ్రెల్లో 6386 మంది మూడవ గ్రేడ్ లో 897 నాలుగవ గ్రేడ్ లో 962 మంది మొత్తం 8664 మంది పనిచేస్తున్నారు. టి ఎస్ ఎన్ పి డి సి ఎల్ లో మొదటి గ్రేడ్ లో 200 మంది రెండవ గ్రేడులో 2756 మంది మూడవ గ్రెల్లో 227 మంది మొత్తం నాలుగవ గ్రేడ్ 3 328 మొత్తం 3, 511 మంది పనిచేస్తున్నారు. నాలుగు రంగాలలో కలిపి 19587 మంది కార్మికులు పనిచేస్తున్నారు. గత కొంతకాలంగా కనీస వేతనం ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఇచ్చే అలవెన్సును ఇవ్వాలని ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

-ఇచ్చిన మాట నిలబెట్టుకోని కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు హామీనిచ్చారు. ఎన్నికలలో లబ్ది పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్న బట్టి విక్రమార్క కు విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల గురించి తెలియక పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల మంత్రిని పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆర్టిజన్ కార్మికులు అంటే ఏమిటని మంత్రి ప్రశ్నించడంతో అక్కడ ఉన్న వారంతా ఆశ్చర్యపోయారు. విద్యుత్తు శాఖలో కీలక స్థానంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల గురించి మంత్రికి కనీసం అవగాహన లేకపోవడం ఏమిటని పలువురు కార్మిక సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు.

-ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ వర్తింపచేయాలి

రెగ్యులర్ ఉద్యోగులకు అమలు అవుతున్న ఏపీ ఎస్సీబీ రూల్స్‌ను ఆర్టిజన్ కార్మికులకు వర్తింపజేయాలని కోరుతున్నారు.రాష్ట్రస్థాయిలో తాడోపేడో తేల్చుకునేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు.ఆర్టిజన్ కన్వర్షన్ సాధన సమితి పేరుతో కొత్తగా జేఏసీ ఏర్పాటుచేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతున్నామని కార్మికులు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ ఇవ్వాలని లేని పక్షంలో సమ్మెబాట తప్పదని కార్మికులు ఖరాఖండిగా చెబుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

విద్యుత్తు కార్మికులను ఆదుకోవాలి



చాలీచాలని వేతనాలతో కాలం వెళ్ళదీస్తున్న ఆర్టిజన్ కార్మికుల వేతనాలు పెంచి ఆదుకోవాలి. తక్కువ వేతనాలతో కుటుంబాలు గడవక ఇప్పటికే వందలాది మంది ఈ రంగాన్ని వదిలిపెట్టారు. కొంత మంది అయితే ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలి. మానవీయకోణములో పరిశీలించి వీరికి కనీస వేతన చట్టం అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని వసతులను ఏర్పాటు చేయాలి. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతాము.

ఈశ్వర్ రావు ,ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు

ఓటర్ జాబితా పై ఇంటింటి సర్వే బాగుంది

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సి.సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పరిశీలన మహబూబ్‌నగర్ జిల్లాలో చక్కగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలోఓటరు జాబితా సవరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లా డుతూ జిల్లాలో 835 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఈ సంవత్సరం మే 25 నాటికి 7,21,784 మంది మంది ఓటర్లు ఉన్నారని, మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం 10,07,986 మంది ఉన్నారని తెలిపారు. అందులో 18 సంవ త్సరాలు దాటిన వాళ్ళు 6,45,716 మంది ఉన్నా రని, ప్రతి బుధవారం రాజ కీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పా టు చేసుకొని ఓటర్ జాబితాలో చేయవలసిన మార్పులు, చేర్పులను మా దృష్టికి తీసుకొని వస్తే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో ఒకరి ఫోటో ఒకరి ఓటర్ కార్డులో వచ్చిన, ఫోటోలు ,మసకగా ఉన్న వాటి స్థానంలో వారి దగ్గర నుండి మంచి ఫోటోను తీసుకొని అప్లోడ్ చేయాలని, పేరు, అడ్రస్సు వంటి కరెక్షన్లతోపాటు, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి వారి డెత్ సర్టిఫికెట్ను పరిశీలించి తొలగించాలన్నారు. ఓటరు నివసిస్తున్న ప్రాంతం లోనే వారికి దగ్గరగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే విధంగా సరిచేయాలని, ఓటర్లకు వారి బిఎల్ఓ ఎవరనేది తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితాలో ముఖ్యులు, సర్పం చులు, వార్డు మెంబర్లు తప్పిపోకుండా చూస ఁకోవాలని 18 సంవత్సరాలు దాటిన వారికి ఫారం-6 దరఖాస్తు చేసుకునే విధంగా, లేదా మార్పులు, చేర్పులు ఉంటే సరి చూసుకోవాలని సూచించారు. , జనవరి 1, 2025 వరకు 18 సంవత్సరాలు దాటే వారి వివరాలను సేకరించాలని, ప్రస్తుతం 18 సంవత్సరాల వయసు దాటిన వారు ఎవరైనా ఓటరు కొరకు దరఖాస్తు చేసుకొనని వారు ఉంటే దరఖాస్తు చేసుకోనేలా వారికి తెలియజేయాలని బి ఎల్‌వోలకు సూచించారు. ఈఆర్వోలు, సూప ర్వైజర్లు ఇంటింటి సర్వేలో నిర్వహిస్తున్న విధానాన్ని బిఎల్ఓ లు వారి పరిధిలోని ప్రతి ఇంటిని పరిశీలి స్తూన్నారో లేదో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ లో భాగంగా ఇంటింటి సర్వే చాలా చక్కగా నిర్వహి స్తున్నారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఐడిఓసి ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావ్, స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్డిఓ నవీన్, ఈఆర్ఓలు, బిఎల్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసమే వినూత్న పథకాలు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో వినూత్న పథకాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కొనసాగు తున్నాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హన్వాడ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఆయన అందిం చారు. అనంతరం ఆయన మాట్లాడు తూ తెలం గాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగు తోంద న్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేక ప్రభుత్వం పైన విమర్శలు చేస్తూ పేపర్లలో ఫోజులు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. మొన్నటికి మొన్న జరిగిన వరదలు తాకిడికి తెలంగాణ అంతా అతలాకుతలం అయితే, రెండు మార్లు అధికారం కట్టబెట్టిన ప్రజలకు భరోసా కల్పించాల్సింది పోయి, అమెరికా లో జల్సాలు చేశారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొదలు పార్టీ వార్డు కార్యకర్త వరకు అందరూ కూడా ప్రజల మధ్యన ఉంటూ ప్రజలకు ఎక్కువ నష్టం జరుగకుండా పనిచేశారని అను క్షణం ప్రజలకు అన్ని విధాలా భరోసా కల్పించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దారం సుధాకర్ రెడ్డి, మారేపల్లి సురేందర్ రెడ్డి , హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, ఎన్ పి. వెంకటేష్ , మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మల్లు నరసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, శివప్రసాద్ రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే



జిల్లాలో ఉన్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణం రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం, సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయం జరిగింది. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం చేస్తా అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాల యంలో, రిటైర్డ్ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాటా్లడారు. గతప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ఎంత విధ్వంసం చేసినప్పటికీ, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 20 వేల కోట్ల రూపా యలను ప్రభుత్వం చెల్లించి, రైతులను రుణ విముక్తులను చేశామని ఆయన గుర్తు చేశారు.కార్యక్రమంలో రాజు సింహుడు, జగపతి రావు, జీవి పాల్ , ఉమేష్ కుమార్ నారాయణ పాల్గొన్నారు.

బాలానగర్‌లో వ్యక్తి దారుణ హత్య

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

నవతెలంగాణ బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శివారులో గల వెంచర్లో బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన వడ్డే పర్వతాలు (30). గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. శవాన్ని జడ్చర్ల ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపినట్లు ఎస్సై తిరుపాలజీ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి సంఘటన స్థలాన్ని చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. మృతుని భార్య సూర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తిరుపాల్ జి తెలిపారు. ప్రమాదాలకు నిలయముగా మారిన పెద్దాయపల్లి చౌరస్తా, ఇటీవల రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెందిన ఓ వ్యక్తి అప్పుల బాధ భరించలేక పెద్దయ్యపల్లి చౌరస్తా వద్ద ఆటో పే నిలిపి ఆత్మహత్య చేసుకున్నారు.ఒక ముందే హత్యా జరగడం చర్చాంసనీయం జరుగుతుంది.

సెకండ్ ఏఎన్ఎమ్ లను రెగ్యులరైజ్ చేయాలి: ఏఐటీయూసీ

మహమ్మదాబాద్: సెకండ్ ఏఎన్ఎమ్ లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సెకండ్ ఏఎన్ఎంలకు పర్మనెంట్ చేయాలని అన్నారు.

వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమీక్ష

నవాబుపేట : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు మండలంలోని కాంగ్రెస్, బీజేపీ,బీఆరెస్, టీడీపీ పార్టీ నాయకులతో ఎంపీడీవో జయరాం నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి అభ్యర్థులు తమ విధి విధానాలు పాటించాలి అని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ భద్రు నాయక్ ఆయా పార్టీల నాయకులు సుధాకర్ రెడ్డి ఆంజనేయులు రాజశేఖర్ రామకృష్ణ శివ రాములు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజుకు ఎమ్మెల్యే హాజరు

బాలానగర్ : దేవరకద్ర మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన దేవరకద్ర మండలం కాంగ్రెస్ యువ నాయ కుడు కుమ్మరి బుచ్చన్న పుట్టిన రోజు వేడుకకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి హాజరైయ్యారు. కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు, రాజురమేష్ జ్ఞానేశ్వర్‌రెడ్డి,పాషా రాములు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల నిరసన



మహబూబ్‌నగర్ : తెలంగాణ గురుకుల విద్యార్థులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ జేఏసీ గురుకుల సంయుక్తంగా గురువారం నిరసన తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో గురు కులాలు .,మైనార్టీ గురుకుల అధ్యా పక, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలి పారు.యూటీఎఫ్ మైనార్టీ గురుకుల విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు సఖి జావేద్, కిష్టయ్య మాట్లాడుతూ గురుకులాల్లో నాణ్యమైన ఆహారం పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచాలని,అశాస్త్రీయం గా ఉన్న టైం టేబుల్ విద్యార్థుల పై ,ఉపాధ్యాయుల పై ఒత్తిడి పెంచుతోందన్నారు. మహిళ ఉపాధ్యాయులు రోజు రాత్రి 9గంటల వరకు పనిచేయించడం హేయమైన విధానమన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వఉద్యోగి రాత్రి 9 గంటల వరకు పనిచేసే స్తున్నారని, 36 గంటలు నిరవధికంగా ఏ ప్రభుత్వ శాఖ ఉద్యోగులు పని చేస్తున్నారో తెలపాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గురుకులాల అధ్యాపకులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



జిల్లాలో దళితులపై దాడులు చేసిన వారిపై, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కేవీపీఎస్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు జిల్లాలో ఉన్న కేసులు వాటి వివరాలను వారి దృష్టికి తీసుకుపోయారు. జిల్లాలో మిడ్జిల్ మండలం వాడియాల గ్రామంలో జులై 12 వ తారీఖున దళిత మధు పై అదే గ్రామానికి చెందిన బిర్లా రమేష్, బెల్ల బీరయ్య, లు అక్రమంగా తరలిస్తున్న ఇసుక మాఫియా గురించి ప్రశ్నించినందుకు దళిత మధు పై ట్రాక్టర్తో ఎక్కించి చంపడానికి ప్రయత్నం చేశారు అతనుతప్పించుకుని, రోడ్ కిందికి దుంకారు. మధు తమ్ముడు, రంజిత్ ప్రశాంతుల పై దాడి చేశారు.దళిత మధు బైకు మొత్తం ధ్వంసం అయింది. నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయింది. ఘటన జరిగి రెండు నెలలుగా వస్తుంది, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. అదేవిధంగా అనువాడ మండలం పెద్ద ధర్పల్లి పల్లె ముని శివారులో సర్వే నెంబర్ 83 లో భూమి కొలుస్తుండగా దళిత మందబాద చెన్నయ్యను,అదే గ్రామానికి చెందిన రమేష్ గౌడ్, రామస్వామి గౌడ్, వచ్చి అకారణంగా దళిత చెన్నయ్య పై దాడి చేశారు. ఈ ఘటనపై జూన్ 28న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇంతవరకు కేసు నమోదు చేయలేదన్నారు. కేసు నమోదు చేయించాలని కోరారు. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసిన వారిలో కేవీపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం,టంకర రాములు,జిల్లా నాయకులు ప్రసాద్ తదితరులు ఉన్నారు

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-మదనాపురం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గురువారం పీసీసీ అధ్యక్షుడు, మంత్రి పొన్నం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేతో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నాగన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, మాజీ ఎంపీటీసీ శరత్ రెడ్డి, దంతనూర్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి వెంకటన్న, నాయకులు సాయిబాబా, బాను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన సీపీఎం నాయకులు



నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కే.రాణిని గురువారం మండల సీపీఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మండల నాయ కులు సిహెచ్. వెంకటయ్య, వి.కృష్ణయ్య, రవిప్రసాద్, ఈశ్వర్, వెంకటేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ పదవికి పోటాపోటీ

- ఆత్మకూరు మార్కెట్ కమిటీ కాలపరిమితి ముగిసి రెండేండ్లు
- ఆశావాహుల పైరవీలు
- చైర్మన్ గిరి ఎవరికి దక్కుతుందోనని నాయకుల్లో ఉత్కంట



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కాలపరిమితి పూర్తై దాదాపు రెండు సంవత్సరాలౌతోంది. కాని ఇప్పటి వరకు నూతన కార్యవర్గాన్ని నియమించలేదు. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ చైర్మన్ పదవి అమరచింతకు చెందిన వారికి దక్కగా ప్రస్తుతం ఆత్మకూరుకు చెందిన వారికి ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి తొమ్మిది నెలలు కావొస్తున్నా మార్కెట్ కమిటీని నియమించక పోవడంతో పార్టీ నాయకుల్లో నైరశ్యం నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక మార్కెట్లకు కమిటీల నియమించిన ప్రభుత్వం ఆత్మకూరు మార్కెట్‌కు ఎందుకు నియమించలేదని ప్రశ్నిస్తున్నారు.

తీవ్ర పోటీ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్థానిక నాయకులు నామినేటెడ్ పదువులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యం గా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం దాదాపు పది మందికి పైగా పోటీలో ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వల హయాంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అమరచింత మండలానికి చెందిన వారికే ఇచ్చారని ఈసారి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వారికే ఇవ్వాలని మండల కాంగ్రెస్ నాయకులు పట్టు పట్టినట్లు సమాచారం. అదే విధంగా అమరచింత మండల నాయకులు సైతం చైర్మన్ పదవి తమకే ఇవ్వాలని డిమాండ్ చేస్తునట్లు తెలుస్తోంది. కాగా చైర్మన్ పదవి కోసం ఎవరికి వారు పైరవీలు చేస్తునట్లు సమాచారం. ప్రభుత్వం ఆత్మకూరు మార్కెట్ కమిటీని ప్రకటిస్తే పదవులు ఎవరిని వరిస్తాయోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

కానిస్టేబుల్ మృతిపై చిన్నారెడ్డి సంతాపం



నివాళి అర్పిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శ్రావణి బుధవారం దేవరకొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గురువారం యాపర్ల గ్రామానికి వెళ్లి శ్రావణి భౌతిక కాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు విక్రమ్ గౌడ్, పెద్దమందడి రాజు తదితరాలు ఉన్నారు.

రైతుల అరెస్టును ఖండించిన మాజీ మంత్రి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలన్న రైతులను అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఆగస్టు 15 వరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రుణమాఫీ అయిపోయిందనడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూయించి అధికారం దక్కించుకుందని విమర్శించారు. రుణమాఫీ కోసం రైతులు అంతకు మించిన వడ్డీ కట్టి రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారం పిల్లితో చెలగాటం రైతులకు ప్రాణ సంకటంగా మారిందన్నారు. కనీసం రైతులను ప్రజాభవన్‌లో వినతి పత్రం ఇవ్వనివ్వడం లేదని ఇదేనా ప్రజా పాలన అని ప్రశ్నించారు. అసలు ఈ రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ జరగలేదని ఇప్పటి వరకు లక్ష రూపాయల వరకు మాత్రమే మాఫీ చేశారన్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.

క్రమశిక్షణ, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు

- జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి రవికుమార్



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రవికుమార్

నవతెలంగాణ- వనపర్తి

క్రమశిక్షణ పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.రవికుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం వనపర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో లోక్అదాలత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యతో పాటు దేశభక్తి, సేవాభావం అలవర్చుకోవాలని, వివేకానందుడి లాంటి గొప్ప వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాల్సిన అవసర విద్యార్థులు, యువతులపై ఉందన్నారు. సమాజ హితమే లక్ష్యం గా పనిచేయాలని చెప్పారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. చిన్నప్రాయంలోనే చట్టాలపై అవగా హన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, వినియోగదారుల చట్టం తదితర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సెలర్ శ్రీదేవి, న్యాయవాద సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ హవిలారాణి, మైనార్టీ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.40వేలు పలికిన గణపతి లడ్డూ



లడ్డూను దక్కించుకున్న యువకుడితో గ్రామస్తులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని కర్వెన గ్రామంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూ రూ.40వేలు పలికినట్లు గ్రామస్తులు తెలిపారు. బుధవారం రాత్రి గణనాథుడి నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నిర్వాహ కులు ప్రత్యేక పూజలు చేసి లడ్డూ వేలం నిర్వహించారు. వేలంలో గ్రామానికి చెందిన కొత్త ఆనంద్ రూ.40వేలు పాడి లడ్డూను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో గ్రామ నాయకులు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సాయుధ పోరాట వారోత్సవాలు



వారోత్సవాల్లో మాట్లాడుతన్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో గురువారం ఉదయం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకులు శ్రీహరి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ త్యాగాల ఫలితంగా గ్రామాల్లో వెట్టి చాకిరి రద్దైందని, కౌలుదారులకు చట్టబద్ధమైన హక్కులు వచ్చాయన్నారు. దున్నేవాడికే భూమి అనే నినాదం దేశ రాజకీయాల్లో ఒక ఎజెండాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎం.బాలకృష్ణ, కె.రాములు, చిన్న అంజి, వెంకటరాములు, తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నూర్ మజీద్ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యవత రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసి ఇతరులకు ప్రాణదాతలు కావాలని కోరారు. పట్టణంలోని నూర్ మజీద్ ఆవరణలో ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని, రక్తదానం చేసేవారు సెల్ నెంబర్ 8019820450ను సంప్రదించి ముందు గా పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరో వార్డు మెట్టుపల్లెకు చెందిన రంగం నాగన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఆయన బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. ఆయన వెంట రంగం కిష్టన్న, రంగం చిన్న కృష్ణ, మన్నెం, సూగురు శాంతన్న, రెడ్యానాయక్ ,జయరాం నాయక్, రవీంద్ర నాయక్ ,రంగం బాలయ్య , ఎం.అంజి, నందిమల్ల అఖిల్, చంద్ర, సింగనమణి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

- రెవెన్యూ అధికారులకు అఖిలపక్ష నాయకుల వినతి



తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూర్

దళిత కుటుంబాన్ని ఆదుకోవాలంటూ గురువారం వివిధ పార్టీల నాయకులు తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని పరిమళ కాలనీలో నివాసం ఉంటున్న దాసరి లింగన్న గుడిసెను మున్సిపల్ కమిషనర్ ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం తగదన్నారు. సర్వేనెంబర్ 501/1 లో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న దాసరి లింగన్నకు గత ఎమ్మార్వో, గ్రామపంచాయతీ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చి వారు చూపిన స్థలంలో గుడిసె వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. కాగా గుడిసెను తొలగించాలంటూ ఇటీవల మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇవ్వడంతో పాటు సిబ్బందిని పంపిస్తూ లింగన్న కుటుంబ సభ్యులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారన్నారు. నోటీసులు తీసుకోమని ఒత్తిడి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున రెవెన్యూ అధికారులు లింగన్న నివాస స్థలానికి హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.రాజు, సీపీఐ మండల కార్యదర్శి రాబర్ట్, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ నాయకులు ప్రసాద్, దళిత సంఘ నాయకులు ఎస్. రవీందర్, కేవీపీఎస్ నాయకులు ఎస్. అజయ్, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోం బాబు, జగ్జీవన్ రామ్ పట్టణ కమిటీ సభ్యులు జానకి రాములు, ఏ.మాసన్న తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ జాబితాకు సహకరించాలి

- మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

నవతెలంగాణ-ఆత్మకూర్

తప్పులు లేని ఓటర్ జాబితా తయారికి సహకరించాలని మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి రాజకీయ పార్టీ నాయకులను కోరారు. గురువారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓటర్ జాబితాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ఇదివరకే ప్రతి గ్రామ పంచాయతీ వద్ద ఓటరు జాబితా ఉంచామని దానిని పరిశీలించి ఈ నెల 21 వరకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేయలన్నారు. 28న పూర్తిస్థాయి జాబితా తయారవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకుల సలహాలు సూచనలు తీసుకున్నారు. గ్రామస్థాయిలో తప్పులేని ఓటర్ జాబితా తయారు చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. కాగా ఓటరు జాబితా పరిశీలనకు రెండు రోజులే సమయమిస్తే ఎలా అని వారు అధికారులను ప్రశ్నించారు. పేర్లు, చిరునామ మార్పు కోసం ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ రాజు ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎపీడీఓ సుజాత, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు తూంపల్లి మహేశ్వర్‌రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, రహమతుల్లా, తులసిరాజు, బీఆర్ఎస్ నుంచి పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, గడ్డమీద శ్రీనివాసులు, సీపీఎం నుండి రాబర్ట్, భారతీయ జనతా పార్టీ నుంచి అశ్విని కుమార్, బీఎస్పీ నుండి ప్రకాష్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి నిరంజన్‌రెడ్డి పరామర్శ



శ్వేతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి దశదిన కర్మ గురువారం అవంచ గ్రామంలో నిర్వహించారు. ఈ కర్యాక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లక్ష్మారెడ్డిని పరామర్శించి శ్వేతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

పీసీసీ అధ్యక్షుడికి గౌడసంఘం ఆధ్వర్యంలో సన్మానం



మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గౌడసంఘం జేఏసీ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్‌ను గురువారం వనపర్తి జిల్లా గౌడసంఘం జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గాంధీభవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి జిల్లా గౌడసంఘం జేఏసీ చైర్మన్ ఎస్.రామన్‌గౌడ్, నాయకులు జి.శివ శంకర్ గౌడ్, కే.బస్వరాజు గౌడ్, దాసరి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎగ్జిబిషన్ నిర్వాహకులు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వెరైటీ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరానికోసారి వచ్చే ఇలాంటి ఎగ్జిబిషన్‌ను కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జాకిర్, డీసీసీ ప్రధానకార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ



దిలీప్‌కుమార్ రెడ్డిని పరామర్శిస్తున్న నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి బుధవారం అర్ధరాత్రి గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ఎస్వీ ఎస్ ఆసుపత్రికి అక్కడి నుంచి హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం హైదరా బాద్ ఆస్పత్రికి వెళ్లి దిలీప్ కుమార్ రెడ్డిని పరామర్శించారు. ఒత్తిడి తగ్గించుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అలాగే దిలీప్‌కుమార్ రెడ్డి త్వరగా కోలుకోవాలని వివిధ పార్టీల నాయకులు ఆకాంక్షించారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి



షాపును ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి

నవతెలంగాణ-ఆత్మకూర్

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన జేఆర్‌ట్రేడర్స్ దుకాణాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులను అభినందించి మాట్లాడుతూ వినియోగదారులకు సరసమైన ధరలతో నాణ్యమైన సరుకులు విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, గోల్డ్ మర్చంట్ బంగారు భాస్కర్, జిలాని, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలో బుధవారం నిర్వహించిన ఎస్‌జీ ఎఫ్ (స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్) మండల స్థాయి పోటీల్లో గెలు పొందిన క్రీడాకారులకు బహుమతులు అంద జేసినట్లు ఎస్ఎస్‌యుఐ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, పాఠశాలల పీఈటీలు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, ఎస్ఎస్‌యుఐ నాయకులు జుబేర్‌అహ్మద్, ఖాదర్, జమాల్, తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | సెప్టెంబర్ 20, 2024 | www.navatelangana.com

'మంత్రి జూపల్లిపై బురద చల్లడం సరికాదు '

నవతెలంగాణ పెంట్లవెల్లి

మాజీ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం పై జూపల్లి కృష్ణారావు పై అపనిందలు వేయడం సరికాదని జటప్రోలు గ్రామం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి కేటీఆర్ దిష్టిబొమ్మను అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేశారు.తక్షణమే కేటీఆర్ జూపల్లి కృష్ణారావుకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం జటప్రోలు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకై జూపల్లి కృష్ణారావు స్థల పరిశీలన చేసి రైతు వేదికలో గ్రామస్తులతో మాట్లాడారు.దళితులను కించపరచని మంత్రిపై బురద చల్లడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ , వైస్ ఎంపీపీ భీమ్‌రెడ్డి, సీనియర్ నాయకులునాగిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు: డిపిఎంఎస్

తెలకపల్లి : మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఏర్పాటుచేసి ప్రతిష్టాత్మకంగా అమలు జరపనున్న 14 ఇందిరా మహిళా శక్తి పథకాల అమలులో స్వయం సహాయక సంఘం మహిళలు ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని డిపిఎంఎస్ లు వెంకటేష్ ఫైనాన్స్ ,ఐబి శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో రెండవ కార్యవర్గ మండల మహిళా సమాఖ్య సమావేశము నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 14 పథకాలను అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ఉపాధ్యక్షులు బాలచమ్మ ,సహాయ కార్యదర్శి గాయత్రి,ఏపిఎం నిరంజన్, సీసీలు సుజాత, సుగుణయ్య, నరసింహ, నిరం జన్, గ్రామ సంఘం అధ్యక్షురాలు. పర్వీన్ బేగం, మంజుల, రమాదేవి, నారా యణమ్మ, రజిత, శివలతా, రేనమ్మ, వాణి, నాగమ్మ దీపిక, రాములమ్మ ,చంద్ర కళ, మహేశ్వరి, శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ శైలజ ,అటెండర్ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఐక్యత,దేశభక్తి పెంపొందుతుంది

- ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి

నవతెలంగాణ - తెలకపల్లి



క్రీడలతోనే క్రీడాకారులలో ఐక్యత భావం దేశభక్తి బావలు పెంపందుతాయని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా పోటీల ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి పతాకావిష్కరణ చేసి వారు ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు పాపిశెట్టి శ్రీనివాసులు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాండు, జడ్పిహెచ్ఎస్ పెద్దపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సుఖజీవన్ రెడ్డి, సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి యాదయ్య ,వివిధ పాఠశాల నుంచి వచ్చిన పీడీలు ,పీఈటీలు ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

కొల్లాపూర్ రూరల్ :కొందరు వ్యక్తుల నుండి తమకు ప్రాణ హాని ఉందని, తమ కు పోలీసు రక్షణ కల్పించాలని కొల్లాపూర్ మున్సిపాలిటీ లోని 17వ వార్డు నివాసి పద్మమ్మ కొల్లాపూర్ మండల పోలీసులకు, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఉన్న తన ఇంటి 1-9-193 పైకి కొప్పెరపు శ్రీనివాసులు అతని భార్య ఆయన మరదలు లగిసెట్టి రేఖ, రాణి ఆమె కూతురు ప్రవళిక ఆమె భర్త రాజు కొంతమందిని తీసుకొని బుధవారం మధ్యాహ్నము తమపై దాడి చేసి ఇంటిలో ఉన్న తన (పద్మమ్మ) ను, తన తల్లిదండ్రులు సరోజమ్మ, రామచంద్రయ్యలను కొట్టడం జరిగిందని వారి దాడిలో గాయపడిన పద్మమ్మ కొల్లాపూర్ మండల పోలీసులకు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ విజ్ఞప్తి చేశారు. పై పేర్కొన్న వ్యక్తులు తన ను తన కుటుంబ సభ్యులను చంపుతామని పదేపదే తమ ఇంటిపై దాడి చేస్తూ తమను కొట్టి గాయపరుస్తున్నారని కాబట్టి ఆ వ్యక్తుల నుండి తమకు ప్రాణహాని ఉందని తమపై దాడి చేసిన ఆ వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుని వారి నుండి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని పద్మమ్మ కొల్లాపూర్ మండల పోలీసులకు రాత పూర్వకం గా విజ్ఞప్తి చేశారు. కొప్పెరపు శ్రీనివాసులు అతని భార్య ఆయన మరదలు లగి శెట్టి రేఖారాణి ఆమె కూతురు ప్రవళిక ఆమె భర్త రాజు వారి అనుచరులు చేసిన దాడిలో గాయపడిన పద్మమ్మను వైద్యశాలకు పంపించి చికిత్స చేస్తున్నారు.

ఫోటోగ్రాఫర్లు అధైర్య పడవద్దు అండగా ఉంటాం

కందనూలు :ఫోటోగ్రాఫర్లు ఆత్మహత్యలు చేసుకోకూడదని ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు నిన్న సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సిరసవాడ గ్రామానికి చెందిన జలాల్ అనే ఫోటోగ్రాఫర్ గత కొంతకాలంగా వీడియోగ్రఫీ చేసుకుంటూ కల్వకుర్తి పట్టణంలో అద్దె ఇంట్లో జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు జలాల్ కు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు ఆర్థిక సమస్యల వల్ల నిన్న సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. తండ్రి చనిపోవడంతో ముగ్గురు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో అనాదలయ్యారు ఈ విషయం తెలిసిన సంఘం పెద్దలు నిన్న రాత్రి కల్వకుర్తి పట్టణంలో జలాలు యొక్క మృతదేహానికి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ యొక్క కుటుంబానికి ఫోటోగ్రాఫర్ల సంఘం తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్, జిల్లా ముఖ్య సలహాదారు రాష్ట్ర లైఫ్ మెంబర్ కట్టా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ఋషిపాగ శ్రీను, అసంపీర్ , సురేశ్, వీరేందర్, వాహిద్ ,నాగరాజు జిల్లాకి చెందిన ఫోటోగ్రాఫర్లు వున్నారు.

బదిలీలైన ఎస్జీటీలను విడుదల చేయండి

నవతెలంగాణ - తెలకపల్లి

జిల్లాలోని వివిధ మండలాలలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నియమాకాలు చేపట్టి బదిలీ అయిన ఎస్జీటీలను విడుదల చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు అన్నారు గురువారం స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్ టి యు) పిలుపుమేరకు మండలంలోని గౌరెడ్డిపల్లి, లక్నారం, గోలగుండం, పెద్దూరు, ఆలేరు, బొప్పల్లి , పెద్దపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని అనంతరం యూనియన్ సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ మండలాలలోని ఖాళీలలో వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి బదిలీలలో ఆగిపోయి ఉన్న ఎస్‌జిటి ఉపాధ్యాయులను విడుదల చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ రఘురాం రెడ్డి, మండల అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జాంగిర్ పాషా, జిల్లా కౌన్సిలర్స్ బి. విష్ణు, విజయ్ కుమార్ సంఘ సభ్యత్వ క్యాంపెనింగ్‌లో పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాభవన్ను ముట్టడిస్తాం

నవ తెలంగాణ - కందనూలు



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య మిత్రల సేవలు సమస్యలు పరిష్కరించాలని 45 రోజుల ముందు ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చిన ఆరోగ్య మిత్రల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపడం లేదని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం ఏవోగారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరోగ్యమిత్రల జిల్లా గౌరవాధ్యక్షులు బంగారయ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 45 ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఎంతోమందికి సేవలందిస్తున్న ఆరోగ్య మిత్రుల సేవలు అందిస్తూ వారి యొక్క సంక్షేమానికి పాటుపడుతున్న ఆరోగ్యం మిత్రల పట్ల ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎంత హట్టాహాసంగా పేద ప్రజల యొక్క ఆరోగ్య సేవలు మెరుగుపరచాలని ఈ పథకాన్ని ప్రారంభించారు. అప్పటినుంచి నేటి వరకు ఎంతోమంది ప్రజలకు సేవలందిస్తూ చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండి లాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం కోసం దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని లేదంటే సమస్యల పరిష్కారం కోసం ప్రజాభవన్ ముట్టడిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా అధ్యక్షులు వేముల కురుమయ్య కుందేటి మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రచార కార్యదర్శి కే పరశురాములు, కోశాధికారి బొల్లం శ్రీశైలం, బి రాములు ,నర్సింహ, లక్ష్మయ్య, శివాచారి, పరశురాములు రామానుజన్, వెంకటేష్, జయమ్మ, యాదమ్మ ,శంకర్ , పాల్గొన్నారు.

వెల్దండ గురుకుల పాఠశాలను ఆకస్మిక కలెక్టర్.. తనిఖీ

నవతెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి , ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ గురుకుల పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి కావాల్సిన వనరులు చేయాల్సిన పనులను చేయాలని ఆదేశించారు. వసతి గృహంలో నెలకొన్న మరుగుదొడ్ల డోర్ల సమస్యకు ముందుకు వచ్చి సమస్య పరిష్కరించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులను కలెక్టర్ అభినందించారు.అలాగే ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ సీజనల్ వ్యాధుల ప్రభలించే సమయంలో ఆస్పత్రి వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వెల్దండ తహసీల్దార్ కార్తీక్ , వసతి గృహ అధికారి స్వర్ణలత , ఆస్పత్రి ఇన్చార్జి డాక్టర్ అధికారి తదికారులు ఉన్నారు.

డిటీడీవో కార్యాలయాన్ని మన్ననూర్లో కొనసాగించాలి

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి వినతి
- జిల్లాలో 80 శాతం మంది గిరిజనులు అక్కడే
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధర్మనాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి డీటీడీఓ కార్యాలయం మన్ననూర్ లో కొనసాగుతున్నటువంటి డీటీడీఓ కార్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి తరలించే కుట్రను విరమించుకోవాలని, కేవలం ముగ్గురు అధికారుల కోసమే కుట్ర జరుగుతుందని. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్. గిరిజన ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు డి. రామచంద్రనాయక్, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు డి.రాము నాయక్, వినతి పత్రంలో కలెక్టర్‌ని కోరారు. డిటిడిఓ కార్యాలయం స్థానికంగా ఉందని గిరిజనులు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశించారు.సంక్షేమ ఫలాలు అందుతాయని అనుకున్నటువంటి గిరిజనులు వారికి నిరాశ మిగిల్చే ప్రయత్నం చేశారని వారన్నారు. కేవలం ముగ్గురు అధికారుల కోసమే జిల్లా కేంద్రానికి డిటిడిఓ కార్యాలయం మార్చడం మంచిది కాదని వారు అన్నారు. వెంటనే డిటిడిఓ కార్యాలయాన్ని మన్ననూరుకి తరలించకపోతే ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అచ్చంపేట డివిజన్ ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నారని అందుకోసమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ఆర్థిక శాఖ మంత్రి. స్వర్గీయ మహేంద్రనాథ్ 1988లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. అక్కడ ఏజెన్సీ ప్రాంతం కూడా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఆ కార్యాలయానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గిరిజన తెగలు లంబాడి, ఎరుకల, చెంచు గిరిజనులు అధికంగా ఈ ప్రాంతంలోనే ఉన్నారని వారు అన్నారు. (ఏజెన్సీ ప్రాంతం) గిరిజనుల కోసం కార్యాలయం అందుబాటులో తీసుకురావడం కోసం జీవో నెంబర్ 60 ని తీసుకొచ్చి వాటి ఆధారంగానే ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో 80శాతం ఉన్నటువంటి గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావించి ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలను ప్రారంభించింది. ఈ ప్రాంతంలో 15 ఆశ్రమ పాఠశాలలు, 9 హాస్టల్స్ ,5 కాలేజీ హాస్టల్స్, 8 బీఎసి పాఠశాలలు ఉన్నాయి. ఎటు చూసినా తక్కువ కిలోమీటర్ల దూరంలో అందరికి అందుబాటులో ఉన్నటువంటి మననూర్ కీ వెంటనే డిటిడిఓ కార్యాలయం తరలించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని దానికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు వినతిపత్రంలో కోరారు.

కేఎల్ఐ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు కృషి చేయాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాల్వకు గండ్లు కొట్టే వారిపై కేసులు నమోదు చేస్తాం..

నవతెలంగాణ- వెల్దండ



కేఎల్ఐ చివరి ఆయకట్టు అయన నాగిళ్ల వరకు ఈ సంవత్సరం సాగునీరు అందించేందుకు అధికారులు కృషి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్ర సమీపంలోని లక్ష్మాపురం కట్ట సమీపంలో తెగిన కేఎల్ఐ కాలువను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ.. రైతులు కాలువ దాటి తమ పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి స్థానంలో గుణలు ఏర్పాటు చేయడం వల్ల నీరు తక్కువగా వెళ్లడంతో కాలువలు తెగే అవకాశం ఉందని గ్రహించిన ఎమ్మెల్యే వెంటనే రైతులు కాలువ దాటి పొలాలకు వెళ్లే నక్ష బాటల వద్ద వెంటనే బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు కాలువలపై నిర్మించే బ్రిడ్జిలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల చివరి ఆయకట్టుకు నీరు తీసుకువెళ్లలేకపోతున్నామని అధికారులు అప్రమత్తంగా ఉండి బ్రిడ్జిల నిర్మాణం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అక్కడక్కడ రైతులు కాల్వకు గండ్లు ఏర్పాటు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని అలాంటివారు దోషులుగా చేరితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. కాల్వకు గళ్ళు కొట్టడం వల్ల నీరు వృధాగా పోవడంతో పాటు మనము చివరి ఆయకట్టు వరకు సాగునీరు తీసుకుపోలేకపో తున్నామన్నారు. రైతులు కాలువ ద్వారా వచ్చే నీటిని వాడుకోవాలి తప్ప వాటికి గండ్లు కొట్టి నీటి వృధా చేయరాదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కేఎల్ఐ ద్వారా వచ్చే సాగునీటిని ఈ సంవత్సరం చివరి ఆయ కట్టుకు తీసుకు వెళ్లేలా అధికారులు కాలువల మర మ్మత్తులు చేపట్టాలని సూచించారు. అవసరమైన నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అందజేస్తానని పూర్తిగ చేసిన కాలువలతో సాగునీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. గండ్లు ఏర్పడిన కాల్వల కట్టలకు వెంటనే మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ , రైతు సమితి అధ్యక్షులు పర్వత రెడ్డి , వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, మాజీఎంపిటిసి వెంకటరెడ్డి,అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య , యాదగిరి, భక్యానాయక్ ,రామస్వామి, పుల్లయ్య తదితర రైతులు ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- కోడేరు

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అదేవిధంగా బస్టాండ్ కూడలిలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ వర్తింప జేయాలని ఆయన డిమాండ్ చేశారు. రుణమాఫీ కొందరి రైతులకు రెండు లక్షల వరకు వర్తింప చేయక పోవడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారని ఆయన అన్నారు. రైతులు ప్రజలు ఇకనైనా గుర్తించి ప్రతి సమస్య ఎర్రజెండా ద్వారానే సాధ్యమవుతుందని గుర్తించాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు లబ్ధి చేకూర్చే ఎన్నో కార్యక్రమాలను ఎర్రజెండా ద్వారానే సాధించే వీలవుతు oదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మండల ప్రజలు పాల్గొ న్నారు.

విజయ డైరీ పాల రైతుల బిల్లులు చెల్లించాలని ధర్నా రాస్తారోకో..

- శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై పాలు పోసి నిరసన



వెల్దండ : గత మూడు నెలలుగా విజయ డైరీలో పాలు పోసే రైతులకు పాల బిల్లులు రాక రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని వెంటనే ప్రభుత్వ స్పందించి బిల్లులు చెల్లిం చాలని డిమాండ్‌చేశారు. వెల్దండ మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై గురు వారం ధర్న రాస్తారోకో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వెల్దండ మండల పాడి రైతులు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై తమ పాలను క్రింద పారబోసి నిరసన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా పాడి రైతులకు 15 రోజు లకు ఒకసారి బిల్లులు చెల్లించాలని వారు కోరారు. గత కొన్ని నెలలుగా బిల్లులు సక్రమంగా అందకపోవడంతో పాడి రైతులు పాడి పశువుల నిర్వహణ తీవ్ర ఇబ్బం దిగా మారిందని పలువు రైతుల వాపోయారు. పాడి రైతులకు తక్షణమే పెండింగ్ బకాయి బిల్లులు అందించాలని లేని పక్షంలో ధర్నాలు విరమి చేయలేదని భీష్మించుకు కూర్చున్నారు.

"గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలి!

టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ

నవతెలంగాణ- కందనూలు

విద్యార్థుల మనో వికాసానికి భౌతిక అవసరాలు తీర్చుకునేందుకు అశాస్త్రీయంగా ఉన్న గురుకులాల పని వేళలను తక్షణమే మార్చాలని మరియు విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ డిమాండ్ చేశారు.టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు 18,19 తేదీలలో భోజన విరామ సమయంలో నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు గురుకుల సొసైటీల్లో 1022 గురుకుల విద్యాసంస్థలు నడుస్తున్నాయని వీటిలో అయిదున్నర లక్షల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా ముప్పై వేల మంది సిబ్బంది పని చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలిపారు.ఫలితంగా విద్యార్థులు పౌష్టికాహారానికి నోచుకోలేక పోతున్నారని అదే విధంగా కేర్ టేకర్లు వార్డెన్లు లేకపోవడంతో ఉపాధ్యాలపై నైట్ డ్యూటీల భారం అధికమై వారి బోధించే సామర్థ్యం కూడా తగ్గిపోతున్నదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.మహేష్ బాబు పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, మహేశ్, నవీన్ తదితరులు వివిధ గురుకులాల జెఏసి నాయకులు ఉపాధ్యాయులు

కీచక ఆర్ఎంపి సమీర్ అరాచకాలు అరికట్టాలి

- న్యూ లైఫ్ ఆసుపత్రిని సీజ్ చేయాలని ధర్నా
- కీచక ఆర్ఎంపిని ఫోక్సో కింద అరెస్టు చేయా
- ఆస్పత్రిని సీజ్ చేసి సమగ్ర దర్యాప్తు జరపాలి
- ఆ నలుగురు కీచకులు ఎవరో బహిర్గతం చేయాలి



నవతెలంగాణ

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కీచక ఆర్.ఎం.పి సమీర్ అరాచకాలను అరికట్టి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలనీ బాధిత మహిళ స్వప్న నాగర్ కర్నూల్ సీఐ డిఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశారు. బాధిత మహిళలకు ప్రజా సంఘాలు,మహిళలు, మహిళా సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఘటన గురువారం జరిగిన ఇప్పటివరకు నిందితుడు సమీర్ ను అరెస్టు చేయకపోవడం పట్ల మహిళలు ఆసుపత్రి ముందు రోడ్డుపై బైఠాయించి భారీ రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు, డిఎంహెచ్ ఓ, కలెక్టర్లకు



ఫిర్యాదు అనంతరం. నిందితునికి శిక్ష పడే వరకు న్యాయపోరాటం చేస్తామని రెడ్డి సామాజిక నాయకులు హెచ్చరించారు. -న్యూ లైఫ్ ఆస్పత్రి సీజ్ చేసే వరకు వెళ్లేది లేదంటూ భీష్మించి కూర్చున్న మహిళలకు పట్టణ మహిళలు ప్రజాసంఘాలు తమ సంపూర్ణ సంఘీభావం తెలిపారు.ఆస్పత్రిలో చికిత్స కోసం వచ్చిన మహిళా పట్ల దురుసుగా ప్రవర్తించి డాక్టర్ల గౌరవానికి మచ్చ తెచ్చారని వారు విమర్శలు వ్యక్తం చేశారు. తాడూరు మండలం యత్మతాపూర్ గ్రామానికి చెందిన స్వప్న గురువారం జ్వరం వస్తే న్యూ లైఫ్ ఆసుపత్రికి వెళ్లింది. అక్కడ ఆమెకు ఎదురైన ఘటన చూస్తే మనకు ఆశ్చర్యం కలగక మానదు. ఎంబిబిఎస్ లేవల్లో యాక్షన్ చేసే ఆర్ఎంపీ డాక్టర్ సమీర్ బాధిత అమ్మాయిని పట్టుకొని నీకు పెళ్లి అయ్యిందా పిల్లలు ఎంతమంది నీకు పిల్లలు కావడానికి మా దగ్గర అన్ని రకాల వసతులున్నాయంటూ చెప్పాడు. ఈ సందర్భంగా అమ్మాయి ఐవిఎఫ్ లేక చికిత్స చేస్తారా అని ప్రశ్నించింది. ఆ చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుంది మా దగ్గర మిత్రులు ఉన్నారు. వారితో మీరు శారీరకంగా దగ్గరగా ఉంటే మీకు పిల్లలు పుట్టడం ఖాయం అంటూ చెప్పుకొచ్చారు. దీంతో బాధితురాలు స్వప్న తో పాటు వాళ్ళ అమ్మ ఆగ్రహం వ్యక్తం చేస్తూ దాడి చేసే అత పని చేసింది. కోపోద్రిక్తురాలై ఇంటికి వెళ్ళిపోయింది.. తన భర్తకు జరిగిన విషయం చెప్పి గురువారం జిల్లా కేంద్రానికి వచ్చి సీఐతోపాటు డిఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసింది. గౌరవప్రదమైన వైద్య వృత్తిలో పనిచేస్తూ ఇలాంటి అగౌరవపరమైన విధానాలకు పాల్పడం ఏమిటని అధికారులకు విన్నవించుకున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న నిందితులను వెంటనే శిక్షించి ఆసుపత్రిని మూసి వేయించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వైద్య పోలీసు అధికారులు స్పందిస్తూ కేసు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన..

నవతెలంగాణ - ఊరుకొండ

రైతన్నల విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామ శివారులోని కురువ గుట్ట వెనకాల సర్వే నెంబర్ 346లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట రైతన్నల కరెంటు కష్టాలను గుర్తించి.. వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు, గ్రామ రైతులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసినవారిలో ఆర్ ఐ రాఘవేందర్, మండల సర్వేయర్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది దశరథం, ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఊరుకొండ పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమని రవీందర్ గౌడ్, నాయకులు, రైతులు, వడ్డేమోని చిన్నబాలయ్య, కప్పెర ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పై అఖిలపక్ష సమావేశం..

నవతెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల ప్రత్యేక అధికారి కాజా నజీమ్ అలీ ఆధ్వర్యంలో ఓటర్ జాబితా పై ఆయా రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు హాజరై ఓటర్ జాబితా ప్రదర్శన పై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఓటరు లిస్టులలో తప్పొప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఓటర్ జాబితాలో సవరణకు అవకాశం ఉందని రాజకీయ నాయకులు వీటిని దృష్టిలో పెట్టుకొని ఓటర్ జాబితా సరి చేసేందుకు సూచన సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి , ఎంపీఓ లక్ష్మణ్ , సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి ఆ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మెరిట్ జాబితా విడుదల,21న ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో గల బోధన సిబ్బంది ఖాళీల భర్తీ కోసం గత సంవత్సరం పరీక్షలు రాసి మెరిట్ జాబితాలో నుండి 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపిక కాబడిన అభ్యర్థుల మెరిట్ జాబితాను https://deonagarkurnool.weebly.com% అను వెబ్ సైట్ ద్వారా నేడు మెరిట్ జాబితాను విడుదల చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అభ్యర్థులు ఈనెల 21వ తేదీ అనగా శనివారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లోని డిఇఓ కార్యాలయం మొదటి అంతస్తు ఎఫ్ 14 రూమ్ నెంబర్ లో మెరిట్ జాబితాలోని 1:3 నిష్పత్తి ప్రాతిపదికన అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ తో హాజరై తమతమ ఒరిజినల్ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలని ఆయన కోరారు.

కళాకారుల విరాళాల సేకరణ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో అకాలవర్షాల కారణాల వలనఇండ్లు. పొలాలు. మనుషులు చనిపోవడం వారికోసం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం తరపున. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధ వారం మండల కేంద్రంలోని కిరాణం షాపులు, టీ కొట్టులు, బట్టల దుకాణాల, సెల్ ఫోన్ దుకాణాలు, కిరాణం దుకాణాలు ఫర్టిలైజర్ షాపుల దగ్గర కళాకారులుపాటలు పాడుతూ విరాళాలు సేకరించినట్టు .జిల్లా ఇన్చార్జి మధ్యల అర్జున్, తగిలి రామచందర్,తుపాకుల వెంకటేష్, కాటేపాగ నరసింహలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు చింతకుంట శంకర్. విజయలక్ష్మి .శ్రావణ్. మహేష్. రామకృష్ణ. శ్రీకాంత్. నాగరాజు.హుస్సేన్.డి కేశవులు. కాశి దాసు.హుస్సేన గౌడు.మధు.తదితరులు పాల్గొనారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మండలంలో ని మారేపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రవీణ్ కుమార్ గురు వారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనో హర్ సతీమణి అన్నమ్మ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించారు. ఆమె వెంట గ్రామస్తులు శ్రీరాములు, పరందాములు గౌడ్, మల్లేష్, ఉదయ్ తదితరులు వున్నారు.

బాల విగ్నేశ్వరుడి లడ్డు సొంతం చేసుకున్న సంతోష్ రెడ్డి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలోని శ్రీ విగ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో.. ప్రధాన అర్చకులు మహేశ్వరస్వామి అధ్యక్షతన వినాయకుడి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించిన బాల విగ్నేశ్వరుడి పెద్ద లడ్డూ ప్రసాదం వేలం పాటలో రూ.36,116/- ఊరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, యువ కిశోరం, డైనమిక్ లీడర్ వంగ సంతోష్ రెడ్డి తన సొంతం చేసుకున్నారు. చిన్న లడ్డు ప్రసాదాన్ని ఊరుకొండ మాజీ ఉపసర్పంచ్ నారాయణ రూ.21,116/- దక్కించుకున్నారు.కార్యక్రమంలో బాల విగ్నేశ్వరుడి భక్తబృందం, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో ఆవు మృతి

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన తోళ్ల రాముడు కు చెందిన ఆవు తన వ్యవసాయ పొలంలో గురువారం ఒంటిగంటకు మేస్తూ విద్యుత్ స్తంభం వద్దకు వెళ్లడంతో అక్కడ నీళ్ల తడి ఉండటం వల్ల స్తంభం స్టే వైర్ కు షాక్ గురై 70 వేల విలువైన ఆవు మృతి చెందినట్లు రైతు, గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

బిఆర్ఎస్ నాయకులను అరెస్టు

పెద్దకొత్తపల్లి : బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం లో భాగంగా స్థానిక పోలీ సులు టిఆర్ఎస్ నాయకులైన మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, బె ట్టరి నాగరాజు మరో ఇద్దరిని ముం దస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పండుగలను రాజకీయ కోణంలో చూడొద్దు

- ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నియోజకవర్గంలో ప్రజలందరూ సోదరాభావంతో కలిసిమెలసి సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని, వాటిని రాజకీయ కోణంలో చూడొద్దని స్థానిక ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి ప్రజలను కోరారు. గురువారం సీవీఆర్ భవన్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేటప్రజలు ఎంతో శాంతి సౌమ్యులని, తరతరాలుగా పేట పట్టణంలో శాంతి, సహనంతో పండు గలు జరుపుకొనే సంప్రదాయం కొనసాగిందని, అదేస్ఫూర్తిని భవిష్యత్ తరా లకు అందించాల్సిన భాద్యత మనందరిపై ఉందని అన్నారు. నారాయణపేట పట్టణంలో బుధవారం రాత్రి చిన్న పిల్లల మధ్యన జరిగిన సంఘటన అని, దానిని పెద్దగా చేసి రెచ్చగొట్టే విధానంలో ఎవరు కూడా చూడొద్దన్నారు. పౌ రుల శాంతి భద్రతల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవ సరం లేదన్నారు. ఇకనుంచి శాంతి సంఘాలను ఏర్పాటు చేస్తా మని వాటిలో అన్ని వర్గాల యువతకు అధిక ప్రాధాన్యత కల్పించి వారి ద్వారా సలహాలు సూచనలతో అందరం కూడా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపు కునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే పండుగలను ప్రజల ందరూ కూడా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. గణేష్ నిమజ్జనంలో రెండు రోజుల పాటు బందోబస్త్ నిర్వహించి అలసిపోయిన కూడా సకాలంలో స్పందించి శాంతి భద్రతలకు విఘతం కలగకుండా అన్ని చర్యలు తీసుకోని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన గణేశ్ ఉత్సవాలు

- సహకరించిన సిబ్బందిని సత్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

నియోజకవర్గ కేంద్రంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన అన్ని ప్రభుత్వ విభాగాల సిబ్బందిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం ఘనంగా సత్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీస్,విద్యుత్ సిబ్బందితోపాటు మీడియా సభ్యులను సైతం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మఖ్తల్ పట్టణం ప్రశాంతతకు మారుపేరని, గణేశ్ ఉత్సవాలు ఎలాంటి చిన్న ఇబ్బంది లేకుండా ముగియడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈసారి గణేశ్ నిమజ్జనం ఆలస్యంగా జరిగినా ఎంతో ఓర్పుతో సహకరించిన పోలీస్, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను కాకుండా పూర్తిగా మట్టి గణపతులను ప్రతిష్టించేలా కొత్త ఒరవడిని సృష్టించి...రాష్ట్రంలో నే మఖ్తల్ ను ప్రత్యేక గుర్తింపు తీసుకువద్దామని, ఇందుకు ఆందరూ సహకరించాలని కోరారు. అనంత చతుర్దశి లోపు నిమజ్జనం పూర్తి చేసుకునేలా అన్ని పార్టీలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి, నిర్ణయం తీసుకుందామని అన్నారు. గణేశ్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు అన్నదానం చేపట్టారని, మఖ్తల్ నియోజకవర్గం పరమత సహనానికి నిదర్శనమని అన్నారు. ముస్లింల ర్యాలీకి సైతం అందరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీశ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, ఎంపీడీవో రమేష్, ఏఈ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ పావని, మల్లికార్జున్, నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను, గణేశ్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్ , శంషొద్దీన్ , వాకిటి శ్యామ్ , బోయ రవికుమార్, కావలి తాయప్ప, మందుల నరేందర్, కట్టా వెంకటేష్, నగేశ్, వాకిటి హన్మంతు, సత్యారం రవి, కావలి రాజేందర్, గుడెబల్లూర్ నాగరాజ్ , రంజాన్ ,ఫయాజ్, అబ్దుల్ రహమాన్, నయుం, అసముద్దీన్, వాకిటి అంజనేయులు, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం ..
అవగాహన సదస్సు కరపత్రాల విడుదల



నవ తెలంగాణ - ఊట్కూర్

జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30 న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహిం చబోయే సమాచార హక్కు చట్టం 2005 అవగా హన సదస్సుకు సంబంధించి కరపత్రా లను గురువారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో విడుదల చేశారు. తహసీల్దార్ చింత రవి, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు మ్యాతరి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి : ఎంపీడీఓ

నవ తెలంగాణ - ఊట్కూర్

ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 తేదీ వరకు తెలుపాలని ఎంపీడీవో ధనంజయ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల అధ్యక్షులతో ఓటర్‌జాబితా పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఈ నెల 21 తేదీ వరకు తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నవ తెలంగాణ - ధన్వాడ

గురుకుల పని వేళలు సవరించాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీ లక్ష్మయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు..గురువారం స్థానిక గిరిజన కొండాపూర్ గురుకులంలో ఉపాధ్యా యులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని గురుకులాలలో పనివేళలో నిర్ణయిస్తూ జీవో నెంబర్ 16తో ఉత్తర్వులు ఇచ్చారని, ఈ పనివేళతో విద్యార్థులపై ఒత్తిడీ ఉన్నందువలన వెంటనే సవరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజా శ్రీనాథ్ , నరేంద్ర మూర్తి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయడమే లక్ష్యం

- కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ - క్రిష్టా

ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదలకు అండగా నిలుస్తుందని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. గురువారం మండలంలోని ముడుమల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలోని మహాలక్ష్మి పథకంరూ. 500లకు గ్యాస్ సిలిండర్ పథకం ప్రెసిడెంట్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలో రుణ మాఫీ, ఉచిత బస్, గ్యాస్ సిలిండర్ తదితర గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పేదింటికి ఆరు గ్యారెంటీలు అందిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని అన్నారు. లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటప్ప, శ్రీనివాస్ రెడ్డి, వాకిటి భీమశంకర్, గడుగు వెంకటేష్, కద్రు తమప్ప, మేకలగోపాల్, చిన్న తిమ్మప్ప, నర్సింలు, మంజునాథ, లింగప్ప పాల్గొన్నారు.



పేటలో స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలు బంద్



నారాయణపేట : జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి జరిగిన ఇరువర్గాల మధ్య ఘర్షణ మూలంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. వివరాల్లోకి వెళితే 16 సెప్టెంబర్ రోజు మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ఒక వర్గం వారు ర్యాలీ నిర్వహించాల్సి ఉండగా గణేష్ నిమజ్జనం సందర్భంగా ర్యాలీని 19వ తేదీకి మార్చుకోవడం జరిగినట్లు తెలిపారు. మిలాద్ ఉన్ నబీ ర్యాలీ గురువారం ఉండగా బుధవారం పాత బస్టాండ్ వీర సావర్కర్ విగ్రహం దగ్గర ఒక వర్గం వారు జెండా పెట్టడం వలన వేరే వర్గం వారు జెండాను తొలగించాలని ఇక్కడ ఎప్పుడు ఇలాంటి జెండాలను పెట్టలేదని తెలపడంతో ఘర్షణ చోటుచేసుకుంది. కొందరు ఇదే అదునుగా చూ సుకొని రాళ్లు విసిరారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాల వారిని సముదాయించారు. వినకపోవడంతో పోలీ సులు లాఠీలకు పనికల్పించారు. ఇందుకోసం గురువారం ఉదయం ఒక వర్గం వారు స్వచ్ఛందంగా వ్యాపార సముదా యాలను మూసివేశారు. సరఫ్ బజార్, సెంటర్ చౌక్, పాత బస్టాండ్ ప్రాంతాలలో ఎప్పటిక రద్దీగా ఉండే ప్రాంతాలలో వ్యాపార సముదాయాలు మూసివేయడంతో రోడ్డు నిర్మానుషంగా మారింది.

విద్యా సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు శ్రీకారం : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

సర్కారు పాఠశాలల్లో చదివే పిల్లల్లో విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కేజీబీవి, జిల్లాలోని మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి నారా యణపేట ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ సర్కారు పాఠశాలల్లో చదివే పిల్లల్లో విద్యా సామర్థ్యాలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడు తోందని, ఇందుకోసం ప్రాథమిక స్థాయిలో (ఎఫ్ఎల్ఎన్) ఫౌండేషన్ లెర్నింగ్ న్యూమరసీ, ఉన్నత విద్యార్థుల ప్రగతి కోసం లిప్ (లెర్నింగ్ ఇంప్రూ మెంట్ ప్రోగ్రాం) కార్యక్ర మాలను పనరుద్ధరించారు. అన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 334, 1 నుంచి 5వ తరగతి వరకు సుమారు 25 వేల మంది విద్యన భ్యసిస్తున్నారని అన్నారు. వీరిలో కనీస అభ్యాసన సామర్థ్యాలు పెంచేందుకు ఫౌండేషనల్ లెర్నింగ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమానికి కేం ద్రం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి మూడు నెలల కోసారి బేస్ లైన్ మధ్యంతర, తుది పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రాథమికోన్నత 85, ఉన్నత పాఠశాలలు 76, కేజీబీవీ 11, మోడల్ పాఠశాల లు 2 ఉన్నాయి. వీటిలో 6 నుంచి 9వ తరగతి వరకు సుమారు 41,600 విద్యార్థులు విద్యన భ్యసిస్తున్నారు. వీరిలో అభ్యాసన సామర్థ్యాలు పెంచేందుకు లిప్ కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుట్టింది. ప్రతి మూడు నెలలకోసారి సామర్థ్యాల పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో బేస్లైన్ పరీక్షలు నిర్వహించారు. వర్షిట్స్, సిలబస్ మాడ్యూల్. పాఠ్య పుస్తకాల ఆధారంగా బోధన చేయాలని కేంద్ర విద్యాశాఖ ఉత్త ర్వులు జారీ చేసింది. ఎంఈఓ, ఎంఎన్ఓ, కాంప్లెక్స్ హెచ్ఎంల పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మొహమద్ అబ్దుల్ ఘనీ, విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్,రాజేందర్ ,ఇన్చార్జి ఏ ఎం ఓ రామచంద్ర చారి, డీఎస్ ఓ భానుప్రకాష్, ఆర్.పీలు, అలోకిత్ ఫౌండేషన్ సభ్యులు యాదునందన్, ఆంజాద్, ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

- మల్టీజోన్ 2 ఐజీ వీ.సత్యనారాయణ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల ర్యాలీలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని ఐజీ వి.సత్యనారాయణ గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో పత్రికా సమావేశంలో తెలిపారు. జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం మిలాద్ ఉన్-నబీ ర్యాలీ సందర్భంగా బుధవారం సాయంత్రం దాదాపు 9:30 గంటల సమయంలో ఒక వర్గంవారు జెం డాలు కట్టడంలో జరిగిన వివాదంలో రెండు వర్గా లు ఘర్షణ పడి రాళ్ల విసరడం వంటివి జరగగా ఎస్పీ యోగేష్ గౌతమ్, పోలీస్ అధికారులు సిబ్బంది తక్షణమే అక్కడికి చేరుకొని అల్లరి మూకలను చెదరగొట్టారు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో అంత ప్రశాంతంగా ఉందని ఇరువురు మత పెద్దలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మత పెద్దలకు సూచించారు. గురువారం ఉదయం ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందితో జిల్లా కేంద్రంలో ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఐజీ తెలిపారు. అనంతరం మిలాద్ ఉన్ నబీ ర్యాలీకి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పోలీసు ఉన్నత అధికారుల పర్యవేక్షణలో ప్రశాం తంగా ముగిసిందని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిని సీసీ కెమెరాల ద్వారా 20 మందికిపైగా గుర్తించడం జరిగిందని, అట్టి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చట్టాన్ని ఎవరు ఉల్లంగించరాదని అన్నారు. రాష్ట్ర డీజీపీ, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ నిరంతర పర్యవేక్షణలో జిల్లాలో ఎలాంటి ఘటనలకు తావు లేకుండా త్వరగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గణేష్ నవరాత్రి ఉత్సవాలు , మిలాద్-ఉన్-నబీ ర్యాలీలు ప్రశాం తంగా ముగిసినందున అందుకు సహకరించిన ప్రజలకు, వివిధ మతాల మత పెద్దలకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్.ఎస్. చౌహన్, జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వై భవ్, టీఎస్ఎస్‌పీఏ అదనపు డైరెక్టర్ ఎన్. వెంక టేశ్వర్లు, డీఎస్పీ ఎన్. లింగయ్య, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



బందోబస్తు మధ్య మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో పాత బస్టాండ్ వీర సావర్కర్ చౌరస్తా దగ్గర జెండా విషయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒక వర్గం వారు వీర సావర్కర్ విగ్రహం దగ్గర జెండాను పెట్టారని అది తొలగించాలని వేరే వర్గం వారు తెలపడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ విషయంపై ఇరువర్గలవారు ఒకరి పై ఒకరు దాడులు జరుపుకున్నారు. కొందరు రాళ్లు విసిరారు. అంతలోపే పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువు వర్గాల వారిని సముదాయించారు. పరిస్థితి విషమించడంతో పోలీసులు లాటిఛార్జి చేశారు. బుధవారం రాత్రి పోలీసులు వీర సావర్కర్ చౌరస్తా దగ్గర పికెటింగ్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని ముఖ్యమైన స్థలాల దగ్గర పోలీసులు పహారా కాశారు. గురువారం మిలాద్ ఉన్ నబి ర్యాలీ ఉన్నందున పేట ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉమ్మడి జిల్లా పోలీసు బలగాలను పేటకు రప్పించారు. గురువారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పట్టణంలోని పురవీధుల గుండా పోలీసులు కవాతు నిర్వహించారు. ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పోలీసుల పర్యవేక్షణలో పోలీసు మిలాదున్ నబీ ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి ఘటన నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎప్పుడు జరగలేదు. ఈ విషయంపై జిల్లా కేంద్రంలోని ఎస్పీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మల్టీ జోన్ టు ఐజీ వి. సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎప్పుడు ఎక్కడ ఎలాంటి మతపరమైన ఘర్షణలు చోటు చేసుకోలేదని గణేష్ నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలు చాలా ప్రశాంతంగా పేట పట్టణంలో ముగిశాయని అన్నారు. మిలాద్ ఉన్ నబీ ర్యాలీ 16 సెప్టెంబరున ఉన్న గణేష్ నిమజ్జనం సందర్భంగా 19వ తేదీ గురువారంకు వాయిదా వేసుకున్నారన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా ఘర్షణ చోటు చేసుకోవడం తో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకమీదట ఎలాంటి గొడ వలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ జోన్ 7 డీఐజీ ఎల్ ఎస్ చౌహన్, ఎస్పీ యోగేష్ గౌతమ్, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్, టీఎస్ఎస్ పీఏ అడిషనల్ డైరెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ప్రవేశం ఉందని ..
దేవాలయాల వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ - కృష్ణా

దళితులకు ఆలయ ప్రవేశం ఉందని రాష్ట్రంలోని ప్రతి దేవాలయం వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ హత్యాచార సంఘటనల పై పోలిస్, రెవెన్యూ అధికారులు ఆలసత్వం వహించవద్దని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. నారా యణ పేట జిల్లా కృష్ణ మండలం మూడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి ఆలయంలో దళితుడైన ఒబులేష్ పెండ్లి చెయ్యనివ్వకుండా అడ్డుకుని కుల వివక్ష పాటించిన సంఘటనపై గురువారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ గ్రామంలో విచారణ చేపట్టింది. విచారణకు ముందు గ్రామంలోని అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పూలమాలలు వేశారు. గ్రామంలోని ఒబులెష్, మారెప్ప, నాగప్ప, గంగమ్మలు తక్కువ కులంలో పుట్టినందుకు తమ పట్ల కుల వివక్ష పాటించి దేవాల యంలో పెండ్లిని జరగనివ్వకుండా ఆలయం తాళం వేసి అవమాన పరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మూడుమాల్ న్యాయ పోరాట కమిటీ నేతలు కుల వివక్ష పాటించి అవమానించిన పూజారి, ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణిని అరెస్టు చేసి జైలుకు పంపాలని, ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న భూసంస్కరణల చట్టానికి విరుద్ధంగా ఉన్న భూములను స్వాధీనం చేసుకొని పెదలకు పంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుందని, దళితులకు దేవాలయంలో ప్రవేశం లేదని వివ రించారు. ఇందుకు స్పందించి చైర్మన్ బక్కి వెంక టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికీ దేవాలయ ప్రవేశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల వద్ద దళితులకు ప్రవేశం ఉందని బోర్డులు ఏర్పాటు చేయాలని, దీంతో అంటరానితనని సమూలంగా రూపుమాపేందుకు దోహద పడుతుందని , వెంటనే కలెక్టర్, ఎస్పీలను అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచి ంచారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో దళితులను కులం పేరుతో అవమానించడం తగదన్నారు. ఒబు లేష్ పెండ్లిని అడ్డుకున్న పూజారి చక్రపాణి తక్షణమే ఉద్యోగం నుం చి తొలగించాలని ఆదేశించారు. ఒకేసారి రెండు ఉద్యోగాలు చెస్తున్న చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు చిటింగ్ కేసును నమోదు చేయా లని రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం 2007 నుండి తీసుకున్న జీతాన్ని రికవరీ చేయాలని ఆదేశించారు. భూసంస్కరణల చట్టానికి విరుద్ధంగా వందల ఎకరాలు భూమి ఉన్నట్లు పిర్యాదులు అందుతున్నందున భూములపై విచారణ చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అర్డీఓ మధు మోహన్‌లను ఆదేశించారు. గ్రామంలోని బాధితుడైన ఒబులెష్ తో పాటు భూమి లేని దళితులకు భూ పంపిణీ చేయాలని, ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. విచారణ అనంతరం గ్రామంలోని దళిత వాడలో పర్యటించి గుడిసెలను పరిశీ లిం చారు. ఒబులెష్ ఇంట్లోకి వెళ్లి కూలి పొయిన ఇల్లును పరిశీలించారు. అనంతరం దళితులతులతో కలిసి రాఘవేంద్ర స్వామి ఆలయ ప్రవేశం చేయించారు. రాష్ట్రంలో ఎక్కడి లేని కుల వివక్ష నారాయణపేట జిల్లాలోని రాజ్యమేలుతుందని ఇంకా రెండు గ్లాస్ ల పద్ధతి పాటించడం సభ్య సమాజానికి తలవంపు అన్నారు. దేవాలయాల ప్రవేశం నిరాకరించడం సిగ్గు చేటు అన్నారు. నవంబర్ నెలలో తిరిగి జిల్లాలో కమి షన్ పర్యటిస్తామని ఆ లోపు రెండు గ్లాసుల పద్ధతిని నిర్మూలించాలని సూచించారు.

అనంతరం మక్తల్ విశ్రాంతి భవనంలో దళితుల నుంచి ఫిర్యా దులు స్వీకరించారు. ప్రజల ఫిర్యాదులన్నిటినీ అధికా రులు పరిష్కరించాలన్నారు. ముడుమల్ దళిత న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్, సభ్యు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్ల శంకర్, అదనపు కలెక్టర్ అశోక్ కమార్, ఆర్డీఓ డీఎస్పీ, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్య దర్శి పి శంకర్, రాష్ట్ర కార్యదర్శి కల్పన, కేఎన్‌పీఎస్ జిల్లా అధ్య క్షులు డీ చంద్రశేఖర్, కార్యదర్శి బీ కృష్ణ, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పృథ్విరాజ్, మద్దిలెటి, జీ నరేష్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం ఉద్మలగిద్ద గ్రామానికి ముస్లింలకు స్మశాన వాటిక (ఖబ్రస్థాన్) స్థలానికి రక్షణ గోడ మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో గురువారం ముస్లీం యువకులు స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ,శివకుమార్ రెడ్డి లకు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబందిత ఏఈ ధర్మరాజ్ కు ఫోన్ చేసి వెంటనే ప్రపోజల్ పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) నాయకులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిమూద్,ఖాసీం,అక్బర్,హజరత్, హుసేనప్ప, వెంకటప్పలు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు వైద్య పరీక్షలు

నవ తెలంగాణ - ధన్వాడ

మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బీడీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో ధన్వాడ తదితర ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు బీడీ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న బీడీ కార్మికులకు బీడీ పరిశ్రమ యాజమాన్యాలు కనీస వేతనాలు అమలు చేయడం లేదని, కట్టు బానిసల్లా దశాబ్దాలుగా వెట్టిచాకిరీ చేస్తూ అనారోగ్యాల బారిన పడి అతి చిన్న వయసులోని రక రకాల రోగాలకు గురై మృత్యువాత పడుతున్నారని అన్నారు. పాలక ప్రభుత్వాలు బీడీ పరిశ్రమపై వందల కోట్ల రూపాయల ను అర్జిస్తున్నా, బీడీ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని అన్నారు. నారాయణపేట జిల్లాలో వేలాది మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నా జిల్లాలో కనీసం ఒక్క డిస్పెన్సరీ కూడా లేదని ధన్వాడ గ్రామంలో ఉన్న డిస్పెన్ సరికి రోజుపని చేసుకుంటున్న కార్మికులు వెళ్లి వైద్య పరీక్షలు ఎట్లా..? చేయించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం స్పందించి నారాయణపేట జిల్లాలో బీడీ కార్మికులకు శాశ్వత డిస్పెన్సరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వైద్య శిబిరంకు డాక్టర్ సాయిరాం ముఖ్య అతిథిగా హాజరు కాగా డాక్టర్ మునీర్ డాక్టర్ నందినీలతో పాటు ప్రసాద్, శ్రీధర్‌లతో కూడిన వైద్య సిబ్బంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలతో పాటు కార్మికులు లక్ష్మి, సుజాత, బాలమణెమ్మమంజుల, సత్యన్న, రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం అమలు చేయాలని నిరసన



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు కనీస వేతనం జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 22,750 ఇవ్వాలని, సిబ్బందిని డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్స్ క్యాడర్ గా గుర్తించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట గురువారం ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనం తరం జిల్లా కలెక్టరేట్ ఏవో జయసుధకు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీ. బాల్ రామ్, రోగ్యశ్రీ సిబ్బంది యూనియన్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గత కొంతకాలంగా పలుమార్లు ఆరోగ్య శాఖ మంత్రికి, ఆర్థిక శాఖ మంత్రి కి, ట్రస్ట్ సీఓలకు వినతి పత్రాలు ఇచ్చిన తమ సమ స్యలు పరిస్కారం కాలేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవటం వల్లనే తప్పనిసరి పరిస్థితుల్లో 18-9- 2024 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా జీతభత్యాలు ఇవ్వడంతో కనీస వేతనం అమలు చేయడం లేదని, అరకొర వేతనాలతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితులు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ఆరోగ్య శ్రీ సిబ్బందిని కాంటాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు. 16 సంవత్సరాలుగా పీహెచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బందిని తిరిగి పిహెచ్ సి లోనే విధులకు కేటాయించాలని ఆరోగ్య శ్రీ లో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే దాకా నిరవధిక సమ్మె కొనసాగిస్తామన్నారు. తమ సమస్యలు వెంటనే పరిష్కా రం చేసి తమ సేవలను ఉపయో గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది నాగప్ప, భోగం రాజేష్ కుమార్, అరుణ్ కుమార్, సుభాష్ కుమార్, వెంకటరామిరెడ్డి, రాధిక, సిద్ధిరామిరెడ్డి, వెంకటయ్య, మరికల్ వెంకటయ్య పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు సమిష్టిగా పని చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. గురువారం ఐ.డీ ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో గర్భిణుల ఆరోగ్యం, వైద్య సేవల మెరుగుదల ,జిల్లా వైద్య కళాశాల అభివృద్ధిపై వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్య అధికారి తప్పనిసరిగా ఉండాలన్నారు. హైరిస్క్ గల గర్భిణులను గుర్తించి, ఎలాంటి మర ణాలు సంభవించకముందే, వారికి నైపుణ్యంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఏ.ఎన్.ఎం, ఆశాల ద్వారా గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలన్నారు. గర్భిణులకు ఆరోగ్యం, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి ప్రోగ్రామ్ ఆఫీసర్ తరచూ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్తుండాలని, తద్వారా సమస్యలను తెలుసుకొని నివారణకు చర్యలు చేపటవచ్చాన్నారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌ల కొరతపై ప్రస్తావిస్తూ, త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి,ఖాళీలను భర్తీ చేస్తామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో అవసరమైన సిబ్బందితో పాటు, పరికరాలు, మరియు పర్యవేక్షణకు సంబంధించిన అంశాలను రిపోర్టు చేసి సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. వైద్యుల హాజరు, వారి విధి సమయాలను సక్రమంగా పాటిం చాలని, డ్యూటీ టైమింగ్స్, చార్ట్స్ సంబంధించిన వివరాలను సమర్పించాలని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుతూ ప్రత్యేకపోస్టర్‌లను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప , హాస్పిటల్ సూపరిడెంట్ వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు , తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన జిల్లా స్థాయి సంబురాలు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం యూత్ ఫెస్టివల్‌ను నిర్వహించడం జరుగు తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బీ. నర్సింగ్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఐడీఓసీలోని ఏసీఎల్‌బీ పేషిలో కార్యాచరణ ప్రణాళిక కోసం ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ మేళా, జానపద నృత్యం, జానపద గేయం, కవితలు, పెయింటింగ్, స్పీచ్, హస్త కళలు, టెక్స్‌టైల్స్ , వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటినినిర్వహిస్తున్నట్లు అడిషనల్ కలెక్టర్ తెలిపారు.జిల్లాకు చెందిన 15-29 సంవత్సరాల యువతీ, యువకులు ఉండాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదిలి : 26.09.2024 అని, స్థలం ఎంఏఎల్‌డీ డిగ్రీ కాలేజీ, రిజిస్ట్రేషన్. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ మేళా..భాస్కర్ పా పన్న..9502647200, సాంస్కృతిక కార్యక్రమాలు, జీవన నైపుణ్యాలు, యువ కీర్తి..పవన్ కుమార్ తెలుగు అధ్యాపకులు 8919976218లను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో నోడల్ అధికారి, డీవీఈఓ హృదయ రాజు, డీవైఎస్ఓబీఎస్ ఆనంద్, డీఎస్ఓ భాస్కర్ పాపన్న, సీఎంఓ హంపయ్యతెలుగు అధ్యాపకులు హరి నాగభూషణం, పవన్ పాల్గొన్నారు.

గ్రామీణ ఓటర్ జాబితా.. సవరణలో సహకరించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ - మల్దకల్/గట్టు

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు.. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచా యతీలకు రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి జాబి తాలో గత అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు మండల ఎంపీడీ వోకు సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 28 తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే గట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చెన్నయ్య ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టు విడుదల చేశారా ఆ లిస్టులోని ఏమన్నా పేర్లు తప్పులుగానే ఉంటే సరి చేసుకోవడానికి ఒక లెటర్ ద్వారా తెలియజేయాలని సూచించారు. అంతేకాకుండా వార్డుల ప్రకారం భార్య ఒక వార్డు, భర్త ఒక వార్డుఉంటే ఒకే వార్డులు వచ్చే విధంగా చేయాలని ఒక లెటర్ ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేస్తే వాటిని సరి చేస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పాల్వా యి రాముడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటన్న, బీఎస్పీ మండలఅధ్యక్షుడు గోవి ందు, బీఎస్పీ ప్రధాన కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ కార్యకర్తలు టైలర్ లక్ష్మీనా రాయణ, కాంగ్రెస్ యువ నాయకుడు లక్ష్మన్న, బాలు,తిమ్మయ్య, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై అవగాహన

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మాచర్ల గ్రామంలో 1,4 సెంటర్లో పోషణ సంబురాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ సూపర్వైజర్ వాసంతి మాట్లాడుతూ గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్ర మం చేసి సమతుల్య ఆహారంపైన అవగాహన కల్పించారు. శుభ్రత, పిల్లల ఎదుగుదల , కిశోర బాలికలకు రక్తహీనత లేకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు పెళ్లి చేయాలని అన్నారు.బాల్యవివాహాలు చేస్తే అనారోగ్యానికి గురవు తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పంచయతీ కార్యదర్శి మున్ని నాయక్ , ఆశా వర్కర్ శోభ, అంగన్వాడీటీచర్లు సుజాత, నాగవేణి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

దళితుల సమస్యలు పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

అలంపూర్ :



దళితుల సమస్యలు పరిష్క రించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. గురువారం అల్లం పూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలోని దళితవాడను సందర్శించి, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగన వాయి గ్రామంలో దళితులు అనేక సమస్యలతో బాధలు పడుతున్న, పరిష్కారం చేయాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.దళితవాడలో ఉన్న ప్రాథ మిక పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రమాదాలకు గుర య్యే అవకాశం ఉందని, పాఠశాల ముందు మురికి కాలువ నిర్మాణం చేయక పోవడం వల్ల మురుగునీరు పాఠశాల ముందు నిలుస్తుందని తెలిపారు. ఇండ్ల మధ్య కంప చెట్లు, పిచ్చి మొక్కలు మొలిచి పాములు తేలు సంచరి స్తున్నా యని, దళిత వాడకు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కో రారు. 30 దళిత కుటుంబాలు మట్టి మిద్దెలో, 10 దళిత కుటుంబాలు పూరి గుడిసెలలో నివసిస్తున్నారని, వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయా లని, ఖాళీ ఇంటి స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణంకు రూ.10 లక్షలు కేటా యించాలని కోరారు. వితం తువులు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు మంజూరు కావడంలేదని, ఉన్న ఊర్లో ఉపాధి అవకాశాలు లేక వలసలు పో తున్న కుటుంబాలు ఉన్నాయని అన్నారు. సొంత ఇండ్లు లేక ఒకే ఇంటిలో రెం డు మూడు కుటుంబాలు మగ్గుతున్నాయని, ఇండ్ల స్థలాలులేని వారికి ఇండ్ల స్థలాలు చూయించాలని, లేనిచో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- అలంపూర్



డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన డ్రైవర్ జాఫర్ కుటుంబానికి బుధవారం రూ. 10,840లను అందజేశారు.ఈ సందర్భంగా డ్రైవర్స్ అధ్యక్షులు శ్రీనివాసులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజులు జాఫర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. డ్రైవర్ల సంఘం నుంచి ఎల్లవేళలా అం డగా ఉంటామని భరోసానిచ్చారు. జాఫర్ డ్రైవర్ల సంఘంలో చురుకైన కార్యకర్త అని, డ్రైవర్ల సమస్యల పరిష్కార పోరాటాల్లో పాలుపంచుకున్నాడని అన్నారు. ఆయన మరణం డ్రైవర్ల సంఘానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సాయిబాబా, బుజ్జి, సునీల్, మదన్, మౌలాలి, శేషు, రాముడు, రాజు, తిక్కన్న, అన్వర్ వలి, శివ, నజీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ జాబితా రూపొందించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సీ.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ బీ.ఎం. సంతోష్‌తో కలిసి రెవెన్యూ అధికా రులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణలో ఇంటింటి సర్వే కీలకమని, ఇంటింటి సర్వేను బూత్ లెవల్ అధికారుల ద్వారా నిర్వీరామంగా చేపట్టాలని సూచించారు. ఈ సర్వేలో కొత్త ఓటర్ల నమోదు, ఫోటో మార్పులు, చిరునామా సవరణలు, ఇతర సవరణలు పకడ్బందీగా చేయాలని, తప్పులేమి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధి.కారులను ఆదేశిం చారు. ఓట రు జాబితా రూపొందించేందుకు తహసీల్దారు తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారుల పనితీరును క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రతి ఓటరు జాబితా సవరణ సక్రమంగా పూర్తి కావాలని ఆదేశించారు. ఈక్వీ రేషియోను పెంచే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఉన్న ఓటర్లకు బూత్ లెవల్ అధికారుల పేర్లు, వారి కాంటాక్ట్ వివరాలు తెలియజేసేలా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచి ంచారు. ఫారం - 6 నుంచి 8 వరకు నిర్ణీత సమయంలో పూర్తిగా పూర్తవ్వాలని, ఫారం-8 ద్వారా మరణించిన వ్యక్తుల వివ రాలు సేకరించి ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుని ఓటర్ జాబితా నుంచి వారి పేర్లను తొలగించాలని సూచించారు.ఈ ప్రక్రియను నిర్దిష్టమైన సమయపరిమితిలో పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రాఫ్ట్ ఫోటో జాబితా విడుదలకు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు ఓటరు జాబితా రూపకల్పనకు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు.అన్ని మండలాల్లో స్వీప్ ఓటరు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ఓటర్‌గా నమోదు చేయిం చాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్ఓ లు నిర్వహిస్తున్న రిజి స్టర్‌లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా అద నపు కలెక్టర్లు నర్సింగరావు , శ్రీనివాస రావు , ఆర్.డీ.ఓ. రామ్ చందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్, అన్ని మండలాల తహసీల్దార్లు,బీఎల్ఓలు పాల్గొన్నారు.



ప్రణాళిక బద్ధంగా ఇంటింటీ సర్వే చేపట్టాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



బూత్ లెవెల్ అధికారులు ఇంటింటి సర్వే ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్దిష్ట గడువులో పూర్తిచేసి పారదర్శకంగా ఓటర్ జాబితాను రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ. సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఒంటెల్ పేట, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో గల బూత్ లెవల్ అధికారుల ఇంటింటీ సర్వే పనులను కలెక్టర్ బీ.ఎం సంతోష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ లు ఓటరు జాబితా సవరణ పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొత్త ఓటర్లను జాబితాలో నమోదు చేయడం, మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ అధికారుల రిజిస్టర్‌ను పరిశీలించి, ఆధార్ కార్డ్, ఫోటో సహా వ్యక్తిగత వివరాలు సక్రమంగా నమోదు వంటి అంశాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. అంతేకాకుండా సర్వే చేసిన వివరాలను మొబైల్ యాప్‌లో ఎంట్రీ చేయడం ఎలా జరుగుతోందని తెలుసుకుని, ఆ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు వారికి సరైన మార్గదర్శకాలు అందించారు. పోలింగ్ కేంద్రం నుంచి ఓటర్ల ఇళ్లకు దూరం ఎంత ఉందో తెలుసుకొని ఓటర్లు సులభంగా చేరుకునేలా సమీప ఎన్నికల కేంద్రాలను కేటాయించాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులను గుర్తించి, వారికి ఓటరు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటా సర్వేలో పాల్గొంటున్నప్పుడు ప్రజలు అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించి ఓటరు జాబితా సవరణలో భాగస్వా ములు కావాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మూడు ఈవీఎం గోడౌన్లను కలెక్టంతో కలిసి సందర్శించారు. గద్వాల కలెక్టర్ కార్యాల యం వద్దగల ఈవీఎం గోడౌను, ప్రియదర్శిని డిగ్రీ కళాశాల వద్ద ఉన్న ఈవీఎం గోడౌన్లలో భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణా విధానాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద ఎఫ్ఎల్సి (ఫస్ట్ లెవెల్ చెకింగ్) పూర్తయిందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్సీ ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా నిర్వహించాలంటూ ఆదేశించారు. గోడౌన్ల పరిసరాలను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పా ట్లను సమీక్షించారు. సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ ను తనిఖీ చేసి దాని పనితీరును పరిశీలించారు. రిజిస్టర్‌లను పరిశీలించారు . గోడౌన్లలో అవసరమైన భద్రతా చర్యలు, సరైన లైటింగ్ ఏర్పాటు ఉండాలని, అన్ని వసతులు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భద్రతా మౌలిక సదుపాయాలలో ఎలాంటి లోపాలు ఉండకూడదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు , ఆర్.డీ.ఓ రామ్ చందర్, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ నరేష్, గద్వాల్ తహసీల్దార్, బీ.ఎల్.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ - గట్టు

గ్రామ స్వరాజ్యం 11వ వార్షికోత్సవంను పురస్కరించుకొని గురువారం మండలంలోని రాయపురం పాఠశాలలో గురువందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ నరసింహ హాజరై మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న రామరాజ్యం రావాలంటే దేశంలో 10 లక్షల గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామంలో పాఠశాలలో సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు సక్రమంగా పనిచేసినప్పుడే గ్రామం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నైతిక విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేసినప్పుడు దేశ అభివృద్ధికి వారు ఉపయోగపడతారని అన్నారు. గట్టుకు చెందిన గ్రామ స్వరాజ్యం అనే సంస్థ గత 11 సంవత్సరాలుగా గట్టు మండల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ సమాజ నిర్మాణానికి తోడ్పడే ఉపాధ్యా యులను సన్మానిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నందుకు సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ గట్టు మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం గట్టు మండలంలో ఉత్తమ సర్వీస్ అందించిన 11మందిఉపాధ్యాయులను శాలువా,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గట్టు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నల్లారెడ్డి, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, గ్రామ స్వరాజ్యం అధ్యక్షులు రాజు సాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్విని, కృష్ణయ్య, కృష్ణ మూర్తి, పరుశురాం, రమేష్, నర్సింలుగౌడ్,శ్రీనివాసులు,బుడ్డప్ప, వీరేష్,రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం : బీఆర్ఎస్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బీఆర్ఎస్‌బీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యను ముందస్తు అరెస్టు చేసి అయిజ మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లా డుతూ రైతులకు అబద్దాల మాటలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చి ఇప్పుడు ఊసరవెల్లి లాగా మాట మార్చి రైతులను అరిగోస పెడుతు న్నార న్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క రైతుకు ఏ షరతు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చేయాలన్నారు. సెప్టెంబర్ లాస్ట్ వరకు రైతు భరోసా ఇవ్వాలని లేనిచో నిరాహార దీక్షలు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.

ఇటిక్యాల - నవతెలంగాణ

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు గురువారం చలో ప్రజా భవన్ పిలుపు మేరకు.. రైతులకు తన మద్దతు ఇచ్చేం దుకు వెళుతున్నారన్న ముందస్తు సమా చారంతో జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల బీ.ఆర్.ఎస్ నాయకులు కృష్ణ సాగర్, రఘు సాగర్ లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేని ఫెస్టోలో చెప్పినట్లుగా వందశాతం రుణమాఫీ చేయాల్సిందేనని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలి సి పోరు బాట పడుతామన్నారు. హైదరాబాద్ బయలు దేరిన బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు పేరుతో పోలీసులు అరెస్ట్ చేయ డం దుర్మార్గం అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యే యంగా రైతుల సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.బీఆర్ ఎస్ నాయకులు పరి పూర్ణ ఆ చారి, వీరన్న, నరసింహలను ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ ముందస్తు అరెస్ట్ చేశారు.



జోగులాంబ గద్వాలలో..



గట్టులో..



ఇటిక్యాలలో..



బీఆర్ఎస్ నాయకుడిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ - గట్టు

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో రైతులు గురువారం చలో ప్రజా భవన్ పిలుపు మేరకు.. రైతులకు తమ మద్దతు ఇచ్చేందుకు వెళుతున్నరన్న ముందస్తు సమాచారంతో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ అర్హులందరికీ రుణమాఫీ వర్తింప జేయాలని రైతులు ప్రజా భవన్ ముట్టడి కార్యక్ర మానికి పిలుపు నివ్వగా అక్కడికి వెళ్లకుండా ముం దస్తు అరెస్టు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ హయాంలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా ప్రజా స్వామ్య హక్కులను పూర్తిగా అణచి వేస్తున్నదని ఆరోపించారు. ఆరుగ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్‌ను ఎండగడుతూనే ఉంటామన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) నాయకులు

మహబూబ్‌నగర్ డెస్క్ :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని రైతులు చలో ప్రజా భవన్ ముట్టడి సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు సింగిరెడ్డి , మద్దిలేటి , సీఐటీయూ నాయకులు వెంక టేశ్వర్లను ముందస్తుగా స్టేషన్‌కు తరలించారు. షరు తులు లేకుండా ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్ల పరిష్కారంకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిష్కారం చేయాలని కోరారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వదల పెట్టే ప్రసక్తే లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కూడా లేదని రైతు లకు సంపూర్ణ మద్య తెలిపే సందర్భంలో రైతులను నిర్బంధించడం దారుణమైనది మరొకటి లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు.

నిరుపేద దళిత కుటుంబాన్ని ఆదుకోవాలి

- వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు



నవ తెలంగాణ - అలంపూర్

విద్యుత్ ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయిన నిరుపేద దళిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపల్లె దేవదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. గురువారం అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురై ఆర్థికంగా నష్టపోయిన దళిత కుటుంబాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పరామర్శించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదంతో రేకుల షెడ్డులో నివాసం ఉంటున్న దళిత మరియమ్మ ఇంట్లో బియ్యం, బట్టలు, ఇతర నిత్యవసర వస్తువులు పూర్తిగా ఖాళీ దగ్ధం కావడం జరిగిందని తెలిపారు. వాషింగ్ మిషన్, ఫ్రిడ్జ్, టేబుల్ ఫ్యాన్, 1 సీలింగ్ ఫ్యాన్, సైకిల్, 1 కలర్ టీవీ పూర్తిగా దగ్ధం అయ్యాయని, వీటి విలువ సుమారు మూడు లక్షల వరకు నష్టం వాటిలిందని అన్నారు. నష్టపోయిన కుటుంబాన్ని విద్యుత్ జిల్లా అధికారులు ఆదుకోవాలని, లేనియెడల వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ప్రమాదంలో గాయపడ్డ వారిని.. పరామర్శించిన గోంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ నుంచి మన్నాపురంకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మన్నాపురం గ్రామానికి చెందిన గోవిందు, గోపిలకు ప్రమాదం జరిగి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గోంగళ్ళ రంజిత్ కుమార్ గురువారం పరామర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్‌ని కలిసి వారి పరిస్థితిపై ఆరాతీసి, మెరుగైన చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి, తిమ్మప్ప, సర్వేశ్ తదితరులు ఉన్నారు.

భౌతిక కాయానికి నివాళులు

ఇటిక్యాల - నవతెలంగాణ





జోగులాంబ గద్వాలజిల్లా అలంపూర్ తాలూకా ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన ఉప్పరి విష్ణు మృతి చెందాడు. ఈ విషయం తెలుసున్న యూత్ కాంగ్రెస్ అలంపూర్ తాలూకా అధ్యక్షులు ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి గురువారం వారి స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో అంజి, రవి, పరశురాముడు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని వాయలకుంట తండాకు చెందిన చిన్న బసప్ప తల్లి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.. ఈ విషయం తెలుసుకొన్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా సూర్య బాలగౌడ్‌కు నివాళి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి.

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పెద్ద అన్నయ్య సూర్య బాలా గౌడ్ గుండెపోటుతో మరణించారు. ఇట్టి విషయం తెలిసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వెన్న చర్ల గ్రామం లోని స్వగృహానికి వెళ్లి సూర్య బాలగౌడ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాల గౌడ్ మృతి కుటుంబానికి తీరని లోటని ఆయన అన్నారు. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలోని మాజీ ప్రజాప్రతినిధులు మరియు తాజా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పెద్ద అన్నయ్య సూర్య బాలా గౌడ్ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, కొల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ రమ్య నాగరాజు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో బుడుగుశ్రీనివాసులు యాదవ్, వైస్ చైర్మన్ మెరుగు రాజు,కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు, మాజీ జెడ్పిటిసి మురళీధర్, మాజీ ఎంపీటీసీలు దండు నరసింహ, రవికుమార్, ధర్మేందర్, బద్య నాయక్,మాజీ సర్పంచులు రాధా బాలస్వామి, వి సత్యం,పగడాల చిన్నయ్య, మానస విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రావు, లక్ష్మణరావు,మేకల మల్లేష్, మల్లేష్ యాదవ్, రాంప్రసాద్, ముచ్చపోతు శంకర్ గులాం రసూల్, భాస్కర్ రెడ్డి, బాలింగాచారి, నందు,తదితరులు సూర్య బాల గౌడ్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.

బోజ్జగణపయ్యకు ఘనమైన వీడ్కోలు

నవతెలంగాణ నవాబుపేట

తిమ్మాయపల్లి గ్రామంలో వినాయకుని నిమజ్జనం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నర్సింహ చారి ముఖ్య అతిథిగా హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.చివరి రోజు గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి గణపతి బప్పా మోరియా అంటూ ఆటాపాటా ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ, మండల మాజీ ప్రచార కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టంకర నిరంజన్, కాంగ్రెస్ నాయకులు కేశవాచారి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వల్కే శ్రీనివాసులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు వడ్ల శ్రీనివాస్ చారి, కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు

వెరైటీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డేస్క్



మహబూబ్ నగర్ పట్టణం లోని ఎంవీఎస్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన వెరైటీ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన వెరైటీ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను పట్టణంలోని ప్రజలు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఉల్లాసంగా గడపాలని తెలిపారు.చిన్న పిల్లలకు ఇష్టమైన జాయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్ అలాగే మహిళలకు ఇష్టమైన స్టాల్స్ ను నిర్వాహకులు చాలా ఏర్పాటు చేశారని తెలిపారు. ఇలాంటి వాటిని సంవత్సరానికి ఒకసారి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు.ద్వారా మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జాకిర్ , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహ్మారెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు

టిఎస్ పీఆర్టియూ మరికల్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -మరికల్

మరికల్ మండల కేంద్రంలో మండల వనరుల కేంద్రంలోని టిఎస్ పీఆర్టియూ మండల సర్వసభ్య సమావేశం మహమ్మద్ జానీ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో రాబోవు రెండు సంవత్సరాల కాలంలోకి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షులుగా ఎస్.నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ముస్తఫా, అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ జానీ, గౌరవాధ్యక్షులుగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు గౌడ్, మహిళా ఉపాధ్యక్షులుగా శ్రావణి, కార్యదర్శులుగా సంతోష్ కుమార్, వెంకటేష్, మహిళా కార్యదర్శిగా భారతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నికల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి ఎస్ పిఆర్టీయూ నారాయణపేట జిల్లా అధ్యక్షులు పి.నరసింహరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం సంఘం పనిచేస్తుందని త్వరలోనే 317 జీవో ద్వారా ఇబ్బందులకు గురి అవుతున్న ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా సంఘ పక్షాన కృషి చేస్తామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించాలని లేనిపక్షంలో ఉపాధ్యాయలోకం సాధనకు నడుము బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి మద్దూరు, కొత్తపల్లి మండలాల బాధ్యులు భాస్కర్, వెంకట్ రెడ్డి రాష్ట్ర బాధ్యులు సదన్ రావు మరికల్ మండల మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పిఆర్టియూ టి ఎస్ నాయకులు రాంరెడ్డి, నర్సోజి, మధు నరసింహయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాష వారోత్సవాలు



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలం గంగారం పాఠశాలలో సెప్టెంబర్ 14 పురస్కరించుకొని గంగారం కాంప్లెక్స్ పరిధి లోని అన్ని పాఠశాల భాష పండితులు హాజరు అయ్యారు ఈ కార్యక్రమం గంగారం హిందీ పండిత్ కందుకూరి అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగింది .సభాధ్యక్షులుగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ బాలకృష్ణ రెడ్డి వ్యవహ రించారు .విద్యార్థులకు హిందీ భాష పైన అవగాహన హిందీ భాష గొప్పతనం గురించి సీనియర్ ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు పాటలు నృత్యాలు నాటికలు వేశారు .హిందీ జాతీయ భాష అని హిందీ లిపి దేవ నాగరి లిపిఅని దేవనాగరి లిపి దేవతల లిపి అని అన్నారు ఈ. కార్యక్ర ్మంలో సీనియర్ ఉపాధ్యాయులు వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ తన కవిత్వం, ఆట పాటలతో విద్యార్థులను ఉత్సాహ పరిచారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, రాజారాం ప్రకాష్, మహమ్మద్, రత్నశేఖర్ ,రాజ ప్ప, కొములయ్య ,శ్రీకాంత్ యాకు బలి.లక్ష్మి నారాయణ శ్రీనివాస్ చరి ఇందుమతి ఊర్మిళ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

ఇండియ సౌత్ జోన్ సైకిల్ పోటీలలో సత్తా చాటిన అనిత



మక్తల్ :ఈనెల 14 ,15 తేదీలలో, సైకలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ సైకిలింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కేంద్రంలో జరిగిన కే లో ఇండియా సౌత్ జోన్ ఈనెల 14 ,15 తేదీలలో, సైకలింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కేంద్రంలో జరిగిన కే లో ఇండియా సౌత్ జోన్(దక్షిణ భారతదేశ స్థాయి) మహిళల రోడ్డు స్పీడ్ పది కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా మక్తల్ కేంద్రంలోని లిటిల్ ఏంజెల్స్ పాఠశాల విద్యార్థిని బి. అనిత అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి ఆరు రాష్ట్రాల నుండి 300 మందిబాలికలు పాల్గొన్న సైకిలింగ్ పోటీలలో లక్షల విలువైన సైకిళ్లతో పాల్గొన్న బాలికలకు దీటుగా బి.అనిత ఆర్డినరీ సైకిల్ తో పాల్గొని, పోటీపడి సబ్ జూనియర్ బాలికల విభాగంలో మూడో స్థానం పొంది, నిజామాబాద్ సైకిలింగ్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి రమేష్ శ్రీనాథ్ ద్వారా మెమోటోను అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మై బోలి,పీఈటి బి. దామోదర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కే లో ఇండియా సౌత్ జోన్ సైకిలింగ్ పోటీలలో మూడో స్థానం పొందిన అనితను జిల్లా సైకిల్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మున్సిపాలిటీ చైర్మన్ పావని మల్లికార్జున్ స్టేడియం గ్రౌండ్లో ఘనంగా సన్మానించి, అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన అతి పేద కుటుంబంలో జన్మించిన బి. అనిత తల్లిదండ్రులు కిష్టయ్య లక్షమి కూలి పని చేస్తూ, ప్రైవేట్ లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో చదివిస్తున్నారు. బి .అనితకు పి ఈ టి బి. దామోదర్, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ద్వారా సైకిల్ పోటీలకు పంపడం ,ద్వారా ,దామోదర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించారు. కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ పాఠశాల చైర్మన్ జగదీష్, ప్రిన్సిపాల్ మై బోలి, పిఈటి దామోదర్ ,తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి బి. విజయకాంతరావు, నిర్వహణ కార్యదర్శి దత్తాత్రేయ, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం బి .అనితను, అందుకు కృషిచేసిన పిఈటి బి. దామోదర్ ను అభినందించారు.

స్వచ్ఛత సాధిద్దాం

మక్తల్ :స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మక్తల్ పట్టణములోని కాలేజీ గ్రౌండ్ లో స్థానిక క్రీడాకారులతో కలిసి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ'లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలనిపిలుపునిచ్చారు ,మున్సిపల్ కమీషనర్ భోగేశ్వర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకాంత్ గౌడ్ ,వ్యవమా ఉపాధ్యాయులు అంబ్రెష్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

వినాయకుని సన్నిధానంలో అన్నదానం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని శివుని మాన్యంలో గంగపుత్ర యువక బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని మండపంలో భక్తులు పూజలు చేశారు. అనంతరం స్థానిక ఎంపీటీసీ 2 బెట్టిరి రేణుక నాగరాజు దంపతులు భక్తులకు, గ్రామ ప్రజలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చింతల గారి రాములు, మల్లేష్ సలేశ్వరం బాల పేరు, గంగపుత్ర యువక బృందం సభ్యులు, పాల్గొన్నారు .

ఓటర్ల జాబితాఅవకతోకలపై ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేస్తాం

పానగల్ : ఓటర్ల జాబితాఅవకతోకలపై ఎన్నికల కమిషనర్ కి ఫిర్యాదు చేస్తానని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ అన్నారు. పానగల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల ఎన్నికల ఓటర్ జాబితాపై అఖిలపక్ష పార్టీలతో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం బాలయ్య నాయక్ మాట్లాడుతూ పానగల్ మండలంలోని 28 గ్రామపంచాయతీలో 41 వేల 467 ఓటర్లు ఉన్నాయి అందులో స్త్రీలు 20 368 ఓటర్లు ఉండగా పురుషులు 21 వేల 100 ఓటర్లు ఉన్నారు మొత్తం వార్డులు 256 ఉండగా సంబంధించిన ఎన్నికల ఓటరు జాబితా పై ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించారు సంబంధించిన గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా గురువారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి , ఎంపీ ఓ, డిప్యూటీ తాసిల్దార్ కాంగ్రెస్ పార్టీ తరపున హైమావతి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏం బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ లిస్ట్ జాబితాపై సమావేశం

నవతెలంగాణ మరికల్

మరికల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఓటర్ లిస్ట్ జాబితాపై అఖిలపక్ష రాజకీయ నాయకులతో మరికల్ ఎంపీడీవో కొండన్న సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కొండన్న మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే తమకు వెంటనే సమాచార ఇవ్వాలని వారిని కోరారు. కొత్తవారు ఉంటే ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పావని, ఆయా రాజకీయ పార్టీల నాయకులు బెలగంది వీరన్న, అయ్యప్ప, వేణుగోపాల్, రాజేష్, రమేష్, ఎల్.రాములు, లంబాడి తిరుపతయ్య, అశోక్ కుమార్ రెడ్డి, రామకృష్ణరెడ్డి, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

అర్హతా పత్రం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎందుకో కాకులు
మా ఇంటి ముందు వాలడం లేదు
గతించిన ముప్పై ఏళ్ల కాలం -
క్రమం తప్పని కాకులు
ఎందుకో అలిగాయి కాబోలు!
మమ్మల్ని నిద్రలేపిన రోజులు కొన్నైతే,
వాటికోసం వేచిన రోజులు మరికొన్ని
ప్రకృతి భోజనం కడుపారా నిండిందా!
మా ఇంటి భోజనం ఏవగింపయ్యిందా!
మరెందుకు రావడం లేదు?
కాకి అరుపులు మాకెందుకో కర్ణపేయమే
అపశకునాల కారు కూతలు
కాకులవి కాదు
ఆరుబయట పల్లకిలో
అవి వాలక పోతే......
ఏదో వెలితి - మరేదో అవ్యక్తభావం
మానవులకే పరిమితమైన అలకలు
పక్షులకు ఆవహించలేదు కదా!
పుణ్యం మూట కట్టుకున్న
మృతుల్ని ఆదరించే కాకులు
బ్రతికుండే మాపై ఎందుకో ఆక్రోశం
జీవన వాసనల్ని కోల్పోయిన
మృతులపై ఔదార్యం
జీవించే మానవులకు
ఎందుకని ఉక్రోషమా?
'మరణం' ప్రసాదించే
కాకుల విహార ఆహారం
జీవమున్న వాళ్లు కోల్పోయిన
కాకుల అర్హతా పత్రం

లక్ష్మణ్ గౌడు
9704930509
మహబూబ్ నగర్